ప్రజాశక్తి
శుక్రవారం 18 జులై 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ట్రంకురోడ్డు
విస్తరణకు సన్నాహాలు

- 100 అడుగులు విస్తరించేందుకు సిద్ధం.!
- వ్యాపారులతో ఎమ్మెల్యే దామచర్ల దశలవారీగా చర్చలు
- అందరిలోనూ సానుకూలత..
- పూర్తిగా దుకాణం పోయేవారికి టిడిఆర్ బాండ్లు జారీ
- మస్తాన్‌దర్గా నుంచి కొత్తపట్నం వెళ్లే రోడ్డు 80 అడుగులకు విస్తరణ

ట్రంకు రోడ్డు (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

నగరంలో వ్యాపారాలకు కీలకమైన ట్రంకురోడ్డు విస్తరణకు సన్నాహాలు కొలిక్కి వచ్చాయి. ఈ రోడ్డు విస్తరిస్తేనే అభివృద్ధితో పాటు వ్యాపారాలు పెరుగుతాయని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆలోచనకు వ్యాపారులు దాదాపుగా ఏకాభిప్రాయానికి వచ్చారు. 90 శాతం మందికి పైగా వ్యాపారులు రోడ్డు విస్తరణకు ఎట్టకేలకు అంగీకారం తెలిపారు. ఒకరిద్దరు వ్యతిరేకించినా మెజార్టీ అభిప్రాయానికి అనుగుణంగానే పోవాలనే ఆలోచనకు వచ్చారు. నోటీసులు ఇచ్చి విస్తరణకు చర్యలు చేపట్టేందుకు కార్పొరేషన్ అధికారులు ఏర్పాట్లలో ఉన్నారు. అందుకు తగ్గ కసరత్తు సాగుతోంది. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పట్టణంలో పలు రహదారులను విస్తరించి.. అభివృద్ధి చేయాలనే పట్టుదలతో ఉన్నారు. కొందరు వ్యతిరేకిస్తున్నా వెనక్కి తగ్గే యోచనలో కనిపించడం ▶ 2లో

రూ.5 కోట్ల విలువైన భూమి
కబ్జాకు యత్నం

- ప్రభుత్వ భూములు ఆక్రమిస్తున్న రియల్టర్లు
- పెద్దనాగులవరంలో యథేచ్ఛగా భూఆక్రమణలు

ప్రభుత్వ భూమి వద్ద రియల్టర్లు ఏర్పాటుచేసిన వెంచర్

ప్రజాశక్తి-మార్కాపురం

పట్టా భూములనే కొంటారు. రిజిస్ట్రేషన్లు కూడా పక్కాగా చేయించుకుంటారు. ఆ తర్వాత కొంత సమయం వేచిఉంటారు. అనుకూలురైన అధికారులు, సానుకూలంగా ఉండే ప్రజాప్రతినిధుల రాక కోసం వేచి చూస్తారు. అంతా అనుకున్నట్లుగా జరిగితే... ఇంకేముంది... అది ప్రభుత్వ అసైన్‌మెంట్ భూమి అయినా... అది ప్రభుత్వ వాగు పోరంబోకు భూమి అయినా... ఏదైనా సరేసరి... ఒక ప్రణాళిక ప్రకారం ఇది వరకే కొనుగోలు చేసిన తమ భూమిలో ప్రభుత్వ భూములను కలుపుకుంటారు. పక్కపక్కనే ఉన్నందున చదును చేస్తూ ఏకం చేయడం వంటి పనులు మొదలు పెడతారు. ఎవరికీ అనుమానం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటారు. వెను వెంటనే ప్లాట్లకు సిద్ధం చేసుకుంటూ... ప్రహరీగా గోడలు నిర్మించుకోవడమో లేక ఇనుప ముళ్ల కంచె తీగతో ఆక్రమించుకున్న మేర కంచెలు నిర్మించుకోవడం జరిగిపోతుంది. ఇబ్బడి ముబ్బడిగా లాభాలను ఆశించే రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొందరు తెలివిగా ప్రభుత్వ వాగులు వంకలతో సహా ఖరీదైన అసైన్‌మెంట్ భూములను సైతం ఎంచక్కా ఆక్రమించేస్తున్నారు. ఏ ఒక్కరికీ అనుమానం కలగకుండా అంతా కొనుగోలు చేసిన భూములుగా నమ్మబలుకుతారు. అందుకు సమాంతరంగా ఆమ్యామ్యాల మాటున భూమి మార్పిడి అనుమతులను పొందుతారు. రాజ మార్గంలో విక్రయానికి బేరం ▶ 2లో

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి

పేదల సంక్షేమమే ధ్యేయం

▶ మెయిన్ 6లో

పిడుగులు పడి ఇద్దరు మృతి

ప్రజాశక్తి-భట్టిప్రోలు, సంతమాగులూరు

పిడుగులు పడి వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు మృతిచెందిన ఘటన గురువారం జరిగింది. భట్టిప్రోలు మండలంలోని ఓలేరు గ్రామ పంచాయతీ పరిధిలో గల వెంకటరాజునగర్‌కు చెందిన గుంటూరు లూద్ మరియన్న (71) గురువారం సాయంత్రం పొలానికి వెళ్లి నీరు పెడుతున్నాడు. ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడింది. ఈ సమయంలో పిడుగు పడటంతో మరియన్న అక్కడికక్కడే మతి చెందాడు.

ఏల్చూరులో..

సంతమాగులూరు మండలంలోని ఏల్చూరు గ్రామ పొలాలలో ఉరుములతో కూడిన వర్షం పడటంతో పిడుగు పడి మహిళ మతిచెందారు. గ్రామానికి చెందిన అమలగిరి పద్మ(47) రోజూ లాగే తన గేదెలను తోలుకొని పొలం వెళ్లింది. గురువారం సాయంత్రం గేదెలను తోలుకొని ఇంటికి బయలుదేరే సమయంలో ఒక్కసారిగా ఉరుములతో కూడిన తేలికపాటి వర్షం పడింది. పొలంలో ఉన్న పద్మ పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మతి చెందింది. ఆ సమీపంలోనే గేదలు కాస్తున్న మరొకరు, గ్రామానికి చెందిన ఓరుగంటి సుబ్బారెడ్డి కూడా పిడుగుపాటుకు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుడిని మెరుగైన వైద్యం కోసం 108 వాహనం ద్వారా నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పద్మకు భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

స్మార్ట్ మీటర్లను రద్దు చేసి..
విద్యుత్ భారాలను తగ్గించాలి

సిపిఎం డిమాండ్

ఇమ్మానియేల్‌కు మెమోరాండం ఇస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

గృహ వినియోగదారులు, అపార్టుమెంట్లకు స్మార్ట్ మీటర్ల బిగింపును వెంటనే నిలిపివేయాలని, ఇప్పటికే బిగించిన స్మార్ట్‌మీటర్లు తొలగించి పాత మీటర్లను ఏర్పాటు చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. గురువారం నాడు విద్యుత్ భవన్‌లో జరిగిన విద్యుత్ వినియోగదారుల అదాలత్‌లో పార్టీ నాయకులు పాల్గొని.. విద్యుత్ వినియోగదారుల అదాలత్ అధికారి ఎన్.విక్టర్ ఇమ్మానియేల్‌కు మెమోరాండం అందజేశారు. అదనంగా ప్రజలపై ఇంధన సర్దుబాటు చార్జీలు, ఎఫ్ఎస్సి చార్జీలు, ట్రూ-ఆప్ చార్జీల రూపంలో మోపుతున్న రూ.15,485 కోట్ల విద్యుత్ భారం రద్దు చేయాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ నగర చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంటి యజమానుల అనుమతి లేకుండా స్మార్ట్ మీటర్లు బిగించి ప్రజలను అధిక బిల్లులతో ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టైమ్ ఆఫ్ డే విధానం ద్వారా విద్యుత్ ఎక్కువగా వాడే సమయంలో ఛార్జీలు గణనీయంగా పెరుగుతాయని, మీటర్లు చెడిపోతే బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. ప్రస్తుతం వినియోగదారులు నెలవారీగా వాడిన విద్యుత్తుకు 15 రోజుల్లో బిల్లు చెల్లిస్తుంటే, స్మార్ట్ మీటర్ అమలుతో వినియోగదారులే ముందస్తు పెట్టుబడి పెట్టాల్సి వస్తోందని తెలిపారు. ఒక సింగిల్ ఫేస్ మీటర్‌కి కనీసం రూ.9 వేలు, త్రీ ఫేస్ మీటర్‌కి రూ.18 వేల ఖర్చు వినియోగదారుల నుంచే వసూలు చేస్తారని, ఆ ఖర్చు కూడా 7 సంవత్సరాల 7 నెలల్లో వినియోగదారులు తీర్చేవిధంగా ▶ 2లో

రూ.5 కోట్ల విలువైన భూమి కబ్జాకు యత్నం

(మొదటిపేజీ తరువాయి)

పెడతారు. సరిగ్గా పైన పేర్కొన్న విధంగా... డివిజన్ కేంద్రమైన మార్కాపురం పట్టణానికి కూతవేటు దూరంలోనే జరుగుతుంది. చేష్టలుడిగిన అధికార యంత్రాంగం, కలిసిసొచ్చిన రాజకీయం... వెరసి రియల్ ఎస్టేట్ విష నాగుల వ్యాపారుల పాలిట 'వరం'గా మారుతోంది. రూ. కోట్ల విలువతో ముడిపడిన ఎకరాల మేర విస్తరించిన ప్రభుత్వ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారుల పరం కానుంది. అంతటి విలువైన భూములు కలిగిన మార్కాపురం మండలంలోని పెద్దనాగులవరం ఇప్పుడీ విషనాగుల కోరల్లో చిక్కుకుంది.

ఇందుకు సంబంధించిన పూర్వాపరాలను పరిశీలిస్తే...పెద్దనాగులవరం ఇలాఖాలోని సర్వే నెంబర్లు 173-1ఎ, 173-2, 176-1 లలో ప్రభుత్వానికి చెందిన అసైన్డ్ భూమితో పాటు వాగు పోరంబోకు భూమి ఉంది. మార్కాపురం పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొందరు సర్వే నెంబర్లు 153-1, 153-2, 153-3లలో 6.36 ఎకరాల భూమిని కలిగివున్నారు. ఈ భూమి వరకు 2012 ఏప్రిల్ 20న మార్కాపురం అప్పటి ఆర్‌డిఒ ద్వారా వ్యవసాయేతర భూమిగా మార్పు జరిగింది. సదరు ఉత్తర్వులతో ఆ భూమిలో లేఅవుట్ వేశారు. చుట్టూ కంచెతీగ వేశారు. ఇంతవరకు బాగానే ఉంది. దాన్ని ఆనుకుని ఉన్న ప్రభుత్వానికి చెందిన సర్వే నెంబర్లు 173-1ఎ, 173-2, 176-1 లలో అసైన్డ్ భూమి, వాగు పోరంబోకు భూమి నాలుగు ఎకరాల మేర ఆ వెంచర్‌లో కలిపేసుకున్నారు. పట్టణ సమీపంలో ఉన్నందున, నివాసాలకు యోగ్యం కావడంతో అక్కడ భూమి విలువ పెరిగింది. ఒక్కో ఎకరం రూ.1.25 కోట్లకు తగ్గకుండా ఉంటుందని అంచనా. ఆక్రమించిన నాలుగు ఎకరాల భూమి విలువ రూ.5 కోట్ల మేర ఉంటుందని తెలిసింది. ఇంతటి ఖరీదైన భూమి కాజేసేందుకు అధికారులతో పాటు రాజకీయ నేతల అండ ఉన్నట్లు తెలిసింది. రూ. కోట్ల విలువ కలిగిన భూ దందాలో ఆమ్యామ్యాల కారణంగా అధికారులు చూస్తూ ఉండిపోయారనేది బహిరంగ రహస్యం!

ట్రంకు రోడ్డు విస్తరణకు సన్నాహాలు

(మొదటిపేజీ తరువాయి)

లేదు. వాస్తవానికి రహదారుల ఆక్రమణలను తొలగించాల్సి ఉంది. విస్తరణకు ఆమోదయోగ్యం ఉన్న చోటల్లా చర్యలు చేపడితే అభివృద్ధితో పాటు వ్యాపారాలు పెరుగుతాయి. ప్రజలకు సౌకర్యం కూడా మెరుగుపడుతుంది. ఇందులో భాగంగానే ట్రంకురోడ్డును 100 అడుగులకు విస్తరించాలని, మస్తాన్‌దర్గా సెంటర్ నుంచి కొత్తపట్నం బస్టాండు వరకూ ఉన్న రోడ్డును 80 అడుగులకు విస్తరించాలని ఎమ్మెల్యే దామచర్ల నిర్ణయించారు. అందుకు తగ్గట్టుగా వ్యాపారులను పిలిచి దశలవారీగా ఆయన చర్చలు జరిపారు. దాదాపుగా అందరూ ఏకాభిప్రాయానికి వచ్చి అంగీకరించారు. ప్రస్తుతం 48 అడుగులే ఉన్న ట్రంకురోడ్డును ఇరువైపులా విస్తరించి 100 అడుగులకు పెంచుతారు. అప్పుడు రాకపోకలకు మంచి సౌకర్యం కలుగుతుంది. మధ్యలో డివైడర్, సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అప్పట్లో అంటే మున్సిపల్ ఛైర్మన్‌గా యక్కల తులసీరావు ఛైర్మన్‌గా ఉన్న సమయంలో విస్తరించారు. అప్పటి నుంచీ మళ్లీ విస్తరణకు అడుగు ముందుకు పడలేదు. వాస్తవంగా చూస్తే విస్తరించడం వల్ల పెద్దపెద్ద పట్టణాల్లో షాపింగ్‌మాల్స్ ఉండే రహదారిగా ట్రంకురోడ్డు మారనుంది. రహదారికి ఉన్న పేరుకు తగ్గట్టుగానే మారనుంది. ట్రంకురోడ్డు కాస్త గ్రాండ్ ట్రంకురోడ్డుగా మారుతుంది. ఇప్పుడు వ్యాపారులు కొంత నష్టపోయినా రోడ్డు విస్తరణ వల్ల భవిష్యత్‌లో ఈ రహదారిలో వ్యాపారం మరింత పెరుగుతుందని భావిస్తున్నారు. దుకాణాలు చాలా లోతుగా ఉన్నాయి. ఇప్పుడు విస్తరణ వల్ల కొన్ని సముదాయాలు కొంత తగ్గుతాయి. 100 అడుగుల విస్తరణ వల్ల 123 దుకాణాలు పూర్తిగా పోతాయి. ఎందుకంటే ఇవి పాతిక అడుగుల లోతులోనే ఉన్నాయి. అదే 90 అడుగులు విస్తరిస్తే 118 పోతున్నాయి. దీంతో వెడల్పు తగ్గిస్తే చేసినా ఉపయోగం లేదనే అభిప్రాయంలో వ్యాపారులున్నారు. ఇక పూర్తిగా పోయే వ్యాపారులకు టిడిఆర్ బాండ్లు జారీ చేయనున్నారు. వాటిని 40 నుంచి 50 శాతానికి బిల్డర్లు, ఇతరులు కొనుగోలు చేస్తారు. అపార్టుమెంట్లకు అదనపు ఫ్లోర్లు వేయడానికి, డీవియేషన్ ఉన్న నిర్మాణదారులు వీటిని వినియోగించుకోవచ్చని చెబుతున్నారు. వాటిని విక్రయించుకుంటే రూ.లక్షల్లోనే నగదు రానుంది. ఇలా కూడా వ్యాపారులకు ఊరట కలిగించారు. ట్రంకురోడ్డు విస్తరణ వల్ల మంచి మేలు జరుగుతుందనే భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ రోడ్డులో రాకపోకలు ఒకవైపునే ఉన్నాయి. రెండు వైపులా లేవు. విస్తరిస్తే రాకపోకలు సజావుగా ఉంటాయి. జనానికీ ఇబ్బంది తీరనుంది. వ్యాపారులకూ మేలు జరుగుతుంది. ఏదేమైనా పట్టణంలో ఎప్పటినుంచో విస్తరణకు నోచుకోని ట్రంకురోడ్డు, కొత్తపట్నం బస్టాండు రోడ్ల విస్తరణ ప్రక్రియ కొలిక్కి తీసుకురావడంలో ఎమ్మెల్యే దామచర్ల క్రియాశీలకంగానే వ్యవహరించారు.

పోగొట్టుకున్న బ్యాగ్ అందజేత

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని కంభం రోడ్డులో గల ఆంజనేయస్వామి గుడి సమీపంలోని హోటల్ దగ్గర సైనికుడు షేక్ మహమ్మద్‌రఫీ బ్యాగును బుధవారం రాత్రి పోగొట్టుకున్నాడు. అందులో విలువైన పత్రాలు, ఐడి కార్డులు ఉన్నాయి. రాత్రివేళ అటుగా వస్తున్న 18వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ డి కరిముల్లా గుర్తించారు. ఆ బ్యాగును ఉన్నది ఉన్నట్లుగా పట్టణ పోలీస్ స్టేషన్‌లో అందజేశారు. బ్యాగులోని పత్రాలు, ఐడి కార్డుల ఆధారంగా బ్యాగు యజమానిని గుర్తించారు. ఆర్మీ ఉద్యోగి మహమ్మద్‌రఫీకి చెందిన బ్యాగు అని తేలింది. పట్టణంలోని కరెంటు ఆఫీసు వెనుక వైపు ప్రాంతంలో నివాసం ఉంటున్నారని తెలిసింది. మహమ్మద్‌రఫీ కుటుంబ సభ్యులకు మార్కాపురం పట్టణ ఎస్ఐలు ఎం సైదుబాబు, డాక్టర్ ఎం రాజమోహన్‌రావు గురువారం అందజేశారు. కౌన్సిలర్ కరిముల్లాను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కందుల సతీమణి వసంత

సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలో 14 మంది, మార్కాపురం మండలంలో ఐదుగురు కలిపి మొత్తంగా 19 మందికి వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం సహాయనిధి నుంచి రూ.11,62,549 విలువ గల చెక్కులు మంజూరయ్యాయి. ఈ చెక్కులను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంతలక్ష్మి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి గురువారం పంపిణీ చేశారు.

విద్యుత్ భారాలు తగ్గించాలి

(మొదటిపేజీ తరువాయి)

రూపొందించడం దుర్మార్గమన్నారు. కొత్త మీటర్ల కోసం మళ్లీ అదే విధంగా ఖర్చు భారం మోపుతారని విమర్శించారు. ఇప్పటికే స్మార్ట్ మీటర్లు అమర్చిన చిన్న వ్యాపారులు, ఇళ్ల యజమానులు అధిక బిల్లులతో కష్టాలు ఎదుర్కొంటున్నారని, విద్యుత్ భారాలను ఈ స్థాయిలో మోపడం అన్యాయం అని తెలిపారు. ఇటీవల 9 నెలల వ్యవధిలోనే ప్రభుత్వం ప్రజలపై రూ.15,485 కోట్ల భారాన్ని మోపిందని, తాజాగా మరో రూ.485 కోట్ల ఛార్జీలు భారం అవుతున్నాయని, మొత్తంగా రూ.16 వేల కోట్ల రూపాయలు ప్రజల నెత్తిపై దారుణంగా భారాలు మోపుతున్నారని విమర్శించారు. విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు అత్యల్ప వేతనాలతో రాత్రి, పగలు తేడా లేకుండా సేవలందిస్తున్నా.. తగిన వేతనాలు అందడం లేదని, గత పీఆర్సీ బకాయిలు కూడా చెల్లించలేదని చెప్పారు. వీరిని రెగ్యులర్ చేసి, కుటుంబ పోషణకు సరిపడే వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నగర కార్యదర్శివర్గ సభ్యులు జి.రమేష్, తంబి శ్రీనివాసులు, నగర నాయకులు టి.మహేష్, బివి రావు, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE-CUM-FAMILY COURT JUDGE: RANGA REDDY DISTRICT AT KUKATPALLY.

O.S.NO. 124 OF 2021

Between:
SMT. M.PADMAVATHI ...Plaintiff
AND
KONCHE SATHAIAH (DIED) & 16 OTHERS ...Defendants

To
D13) Sri Kaja Sreekanth Reddy, S/o. Kaja Subbareddy, A/a: 32 years, Occ: Private Employee, R/o. H.No.1-85, Kostala Veedi, Pidathalagudi Padu, Prakasam District-523225, Andhra Pradesh.

NOTICE

Please take notice that the above Named Plaintiff have filed a Suit for Partition and Separate Possession against the Defendants No.1 to 17. The said case is posted on **06-08-2025** for Appearance of Defendant No. 13. You are hereby required to appear on the said date at **10:30 A.M.** Either in person or through Advocate before the above said court, failing which the matter will be decided in your absence.

SUIT SCHEDULE PROPERTY-A

All That the Land in Sy.No.32, Area Admeasuring Ac.0-15 Gts., Situated at Maktha Mahabubpet Village, Serilingampally Mandal, R.R.District. **North:** Land Belongs to K. Laxmamma, **South:** Land Belongs to K. Laxmamma, **East:** Land Belongs to K. Yadhaiah, **West:** Land in Sy.No. 30.

SUIT SCHEDULE PROPERTY-B

All That the Land in Sy.No. 33, Area Admeasuring Ac.0-03 Gts., Situated at Maktha Mahabubpet Village, Serilingampally Mandal, R.R.District. **North:** Land in Sy.No. 44, **South:** Land Belongs to K. Laxmamma, **East:** Land Belongs to K. Yadhaiah, **West:** Land in Sy.No. 30.

SUIT SCHEDULE PROPERTY-C

All That the Land in Sy.No. 44, Area Admeasuring Ac.0-20 Gts., Situated at Maktha Mahabubpet Village, Serilingampally Mandal, R.R.District. **North:** Land in Sy.No. 32, **South:** Land in Sy.no.44 Part K.laxmamma, **East:** Land Belongs to K. Yadhaiah, **West:** Land in Sy.No. 44 Part.

SUIT SCHEDULE PROPERTY-D

All That the Land in Sy.No. 119, Area Admeasuring Ac.0-20 Gts., Situated at Maktha Mahabubpet Village, Serilingampally Mandal, R.R.District. **North:** Land Belongs to Raghavender Rao, **South:** Land in Sy.No.119 Part, **East:** Land Belongs to K. Yadhaiah, **West:** Land Belongs to Raghavender Rao.

// By order of the Hon'ble Court //
M/s. M. Goverdhan,
Yeturu Srinivasulu - Advocates
Cell No: 9849383488, 9440080503.

కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No. 12 / 2023

కోయి రవణమ్మ - వాది
Vs
తలపనేని గోవిందమ్మ,
వగైరాలు - ప్రతివాదులు

టు,
1. రాయం కళ్యాణి, భర్త శ్రీను,
కోదండరామపురం గ్రామం,
పి.సి.పల్లె మండలం, ప్రకాశం జిల్లా. (డి2).
2. తలపనేని వసుంధర, తండ్రి లేట్ **మాధవరావు,**
నలదలపూర్ గ్రామం, వలేటివారిపాలెం మండలం,
ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా. (డి3).

అయ్యా,

పై నంబరు దావా పరిహారం మీ వగైరాల నుంచి రాబట్టుటకు పై దావాలో మీ వగైరాలపైన డిక్రీ దయచేయు కోరి వాది మీ వగైరాలపై దావా దాఖలు చేసినందుకు మీకు నోటీసు నిమిత్తం **తే 21-07-2025 దిన** వాయిదా వేయబడివున్నది. కావున పై తేది **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట నీవు గానీ, నీ తరపున నీ ప్లీడరు గానీ హాజరై నీ తాలూకు సంజాయిషీ తెలుపుకొనవలసినది. లేనియెడల పై దావా నీ పరోక్షమందు తీర్మానింతురు.

ఎం.ప్రసాదరెడ్డి
వాది ప్లీడరు గారు, కందుకూరు.

దావా సమను
(సి.పి.సి. ఆర్డర్ 5 రూల్ 1 మరియు 5)
మహారాజశ్రీ
మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెం: 171/2018

చింతకుంట రాము మరియు వగైరా........ వాదులు
వర్సెస్
తెలగాని బాలమ్మ (డైడ్) మరియు వగైరాలు
.... ప్రతివాదులు

టు,
7వ ప్రతివాది:
జక్కా లక్ష్మిదేవి, భర్త: రాము
తల్లి: 1వ ప్రతివాది: తెలగాని బాలమ్మ
వయసు: 50 సం॥లు, హిందూ, గృహిణి,
నివాసం: గిద్దలూరు గ్రామం, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాదులు దావా పరిహారం నిమిత్తం అనగా ప్లయింటు షెడ్యూలు భూములకు వాదుల హక్కును డిక్లేర్ చేసి, ప్రతివాదులు అయిన మీనుండి వాదులకు స్వాధీనపరచమని కోరుతూ మీపైన వాదులు పై కోర్టులో, పైనెంబరున దావాను దాఖలు చేసి యున్నారు. ఇందు విషయమై మీకు పలుమార్లు దావా సమన్లు పంపగా అవి మీకు ముట్టని కారణం చేత ఈ దినపత్రిక దావా సమను ద్వారా నీకు తెలియ జేయునది ఏమనగా 06-08-2025వ తేదీన ఉదయం10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలసినది. లేని యెడల మీపరోక్షమందు దావాను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా: 06-08-2025
మార్కాపురం

పంగులూరి గోవిందయ్య
అడ్వకేట్, ఒంగోలు
వుర్ల శ్రీనివాసరావు
అడ్వకేట్, మార్కాపురం
వాదుల తరపు అడ్వకేట్లు
సెల్: 9440510490.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No:1671/2023
in
O.S.No:332/2023

పడిదపు వెంకట ఐశ్వర్య మరియు ఇతరులు
... పిటీషనర్స్/ వాదులు
వర్సెస్
పడిదపు నాగయ్య మరియు ఇతరులు
... రెస్పాండెంట్స్ /ప్రతివాదులు

To,
R2/D2) పడిదపు వెంకటేశ్వర్లు,
తండ్రి నాగయ్య, 43 సం, హిందూ,
వ్యవసాయం,
R4/D4) గుర్రపుశాల సుజాత,
భర్త కోటేశ్వరరావు, 32 సం,
హిందూ, గృహిణి,
ఇరువురిది నివాసము కూచిపూడి గ్రామం,
మర్రిపూడి మండలం, ప్రకాశం జిల్లా.
R5/D5) గోనెల వినోద్ కుమార్
తండ్రి మాల్యాద్రి, 23 సం, హిందూ,
విద్యార్థి,
R6/D6) గోనెల కిరణ్ కుమార్,
తండ్రి మాల్యాద్రి, 21 సం, హిందూ,
విద్యార్థి, ఇరువురిది నివాసము కొండపి గ్రామం,
కొండపి మండలం, ప్రకాశం

పై నెంబరు పిటిషన్లలో మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు మీకు నోటీసులు పంపించినను జారీ కానందున శ్రీ కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం వాయిదా తే:18-08-2025దిఅయి ఉన్నది.కావున పైతేదీ ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తరువుల మేరకు //
వాయిదా తేదీ:18-08-2025

ఇట్లు
ఎస్.ఎం.బాషా,
వాది తరుపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :9949435269.

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 366/2020

షేక్ అమీర్ ...వాది
వర్సెస్
కందిమల్ల రామాంజనేయులు ... ప్రతివాది

To
కందిమల్ల రామాంజనేయులు
తండ్రి నారాయణస్వామి
వయస్సు 56 సం.హిందూ, వ్యాపారం ,
నివాసం: సుజాత నగర్, ఒంగోలు, ప్రకాశంజిల్లా

పైనెంబరు దావాలో మీకు నోటీసు నిమిత్తము ఎన్నిసార్లు కోర్టుద్వారా నోటీసు పంపిననూ నీవు తీసుకొనక కాలయాపన చేయించుటచేత తేదీ 29-07-2025కి వాయిదా అయియున్నది కావున మీరు పైతేదీన పైకోర్టు వారి ఎదుటఉదయం 10:30 కి స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెయను లేని యెడల మీపరోక్షమున తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
అడుసుమల్లి రామయ్య
అడ్వకేట్, ఒంగోలు
సెల్ : 9440390288

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No : 63/2024
OS No : 190/2017

Between
నూల మల్లికార్జున .....DHR
వర్సెస్
ముప్పరాజు వెంగయ్య .....JDR

To
ముప్పరాజు వెంగయ్య, తండ్రి ఎర్రయ్య,
నివాసం : డోర్ నెంబర్ 1- 1- 11,
నిర్మల్ నగర్ ఒంగోలు

పై నెంబర్ EPని DHR పై తెలిపిన కోర్టు వారు OS No : 190/2017 నందు ఇచ్చిన డిక్రి అమలు పరచుట కొరకు దాఖలు చేసియున్నారు U/ఆర్డర్ 21 రూల్ 22 సిపిసి యందు మీయొక్క హాజరు నిమిత్తం తేదీ 24-07-2025 నకు వాయిదా వేయబడినది ఆ రోజున ఉదయం 10.30 గంటలకు మీరుస్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెయను లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

ఇట్లు
ఇనకొల్లు వెంకటేశ్వర్లు
చక్కా బాల చెన్నయ్య
అడ్వకేట్స్, ఒంగోలు

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెం172/2025

రాత్లావత్ బాలు నాయక్ .... వాది
వర్సెస్
గుమ్మా వెంకటరమణ ...... ప్రతివాది

టు,
గుమ్మా వెంకటరమణ, తండ్రి: రాముడు,
వయసు: 43 సం॥లు, హిందూ, వ్యాపారం,
నివాసం: భగత్‌సింగ్ కాలనీ,
మార్కాపురం పట్టణం, మార్కాపురం మండలం,
ప్రకాశం జిల్లా, పిన్ కోడ్: 523316.

పై నెంబరు దావాలోని వాది దావా పరిహారం నిమిత్తం, మీ పైన వాది పై కోర్టులో, పై నెంబరున దావా దాఖలు చేసియున్నారు. ఇందు విషయమై మీకు పలుమార్లు దావా సమన్లు పంపగా అవి మీకు ముట్టని కారణం చేత ఈ దినపత్రిక దావా సమను ద్వారా మీకు తెలియుజేయునది ఏమనగా 25-07-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 25-07-2025
మార్కాపురం

బి.కాశయ్య, పురుషోత్తం నాయక్,
వాది తరపు అడ్వకేట్స్,
సెల్: 9912726289.

ప్రజాశక్తి
3
శుక్రవారం 18 జులై 2025

సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం : సత్య

ప్రజాశక్తి -పొన్నలూరు

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఆంధ్రప్రదేశ్ మార్కెటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య తెలిపారు. మండల పరిధిలోని ముప్పాళ్ళ, రాజుళ్లపాడు, కె.అగ్రహారం గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో

స్థానికులతో మాట్లాడుతున్న దామచర్ల సత్య

టిడిపి మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మాజీ ఎంపిపి కొండ్రగుంట శ్రీనివాసరావు, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు మండవ ప్రసాద్, మాజీ సర్పంచి పల్లపోదు ప్రసాద్, నాయకులు, కర్ర కోటిరెడ్డి, గుమ్మల్ల వెంకట్రావు,ముప్పాళ్ళ గ్రామ అధ్యక్షుడు కోణం మాధవరెడ్డి, జి. రమణారెడ్డి, రాఘవరెడ్డి, మండవ మురళీమోహన్, పల్లపోతు వెంకట్రావు, దాసరి కృష్ణారావు, నరేంద్ర, మన్యం రమణయ్య, డి మధుబాబు, సర్పంచి చిన్న మ1స్తాన్, రామాంజనేయులు, రమణయ్య, మల్లికార్జున, ఉన్నం శ్రీనివాసులు, సన్నమురి నరసింహం, తానికొండ మహేంద్ర, పెరిక లక్ష్మణ్ పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ

నకిలీ రబ్బరు స్టాంప్‌ల కేసులో నలుగురు అరెస్టు

ప్రజాశక్తి-టంగుటూరు

: నకిలీ రబ్బరు స్టాంప్‌లతో ప్రభుత్వ భూమిని తమ పేరుతో రిజిస్టర్ చేయించుకున్న నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు జరుగుమల్లి ఎస్ఐ బి.మహేంద్ర తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్ఐ వివరాలు వెల్లడించారు. జరుగుమల్లి మండలం ఎన్.ఎన్.కండ్రిక దళిత వాడకు చెందిన చింతగుంట్ల అంకయ్య , పొన్నలూరు గ్రామానికి చెందిన గౌడుపేరు రవికుమార్, వలేటివారిపాలెం మండలం కూనిపాలెంకు చెందిన యెద్దూరి ఇమ్మనియేల్, వలేటివారిపాలెం, శాఖ వరం గ్రామానికి తాటిపత్తి అశోక్ నకిలీ రబ్బరు స్టాంపులు తయారు చేయించినట్లు తెలిపారు. వాటి ద్వారా తప్పుడు ధ్రువీకరణ పత్రం సృష్టించి 286 గజాల ప్రభుత్వ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై గ్రామానికి చెందిన కొందరు ఇటీవల మీకోసం కార్యక్రమంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జరుగుమల్లి తహశీల్దారు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. నిందితుల వద్ద నుంచి ఒరిజినల్ రిజిస్ట్రేషన్ కాగితాలు, 2 రబ్బరు స్టాంపులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

హరిబాబుకు అభినందనలు

ప్రజాశక్తి-పామూరు : పామూరు సింగిల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, డైరెక్టర్ రహీముల్లాను టిడిపి నాయకులు, కార్యకర్తలు గురువారం ఘనంగా సన్మానించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శాలువాలు, పులమాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఆకు పాటి వెంకటేష్, నీరికట్టు నాయబ్ రసూల్, నరసింహారావు, వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బారావు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పీరాన్ సాహెబ్‌కు నివాళి

ప్రజాశక్తి- సిఎస్‌పురం రూరల్ : మండల కో ఆప్షన్ సభ్యుడు పఠాన్ మహబూబ్ తండ్రి, విభైలు గ్రామ విఆర్‌ఎ పఠాన్ పీరాన్ సాహెబ్ అంత్యక్రియలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ టియుసి జిల్లా అధ్యక్షుడు మితికేల గురవయ్య, ఎంపిటిసి బైరెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య, మాజీ సర్పంచులు నల్లి నరసింహులు, బత్తుల శ్రీనివాసులు, షేక్ గౌస్ తదితరులు పీరాన్ సాహెబ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు.

మున్సిపల్ పార్కు సందర్శన

ప్రజాశక్తి- కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని పులి వెంకటరెడ్డి పార్కును మున్సిపల్ కమిషనర్ పిల్లి కృష్ణమోహన్ రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పార్కులోని పారిశుధ్య పనులను పరిశీలించారు. పార్కుకు వచ్చే వారికితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. వ్యాయామ పరికరాలకు రిపేర్లు ఉన్నట్లు ప్రజలు కమిషనర్ దష్టికి తీసుకొచ్చారు. పార్కులో కొందరు ఆకతాయిలు ధూమపానం చేస్తున్నారని ఇది పార్కుకు వచ్చే వారికి ఇబ్బందికరంగా ఉందని తెలిపారు. సమస్యను పోలీసు శాఖ దష్టికి తీసుకుపోయి ఆకతాయిలు పార్కుకు వచ్చే వారికి అసౌకర్యం కలిగించకుండా చూస్తానని తెలిపారు.

మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ప్రథమ వార్షికోత్సవం

ప్రజాశక్తి-దర్శి : మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ప్రథమ వార్షికోత్సవం బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు ధనరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిహెచ్‌సి మెడికల్ అధికారి సుమన్,ఎంఇఒలు కాకర్ల రఘురామయ్య, బి.రమాదేవి, సంస్థ జిల్లా పరిశీలకులు యల్లమందారెడ్డి హాజరయ్యారు కొత్త పాలకమండలిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ చేత సంస్థ జిల్లా పరిశీలకులు యల్లమందారెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు.

నూతన కమిటీ ఇదే..

మానవత స్వచ్ఛంద సేవాసంస్థ చైర్మన్‌గా దేవతి ప్రసాదు, కో చైర్మన్‌గా వాకా జనార్ధన్‌రెడ్డి, కన్వీనర్‌గా దనిరెడ్డి వెంకటరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా చీదెళ్ల బసవయ్య, సహాధ్యక్షుడిగా అడపాల గణేష్, ప్రధాన కార్యదర్శిగా గొర్రెపాటి వేణు, కోశాధికారిగా చింతా తిరుపతిరెడ్డి, గౌరవాధ్యక్షుడిగా రాజేశ్వర్‌రెడ్డి, ఇసి మెంబర్లుగా మస్తాన్, ఎన్‌వి.సుబ్బారెడ్డి, జె.సుశీలమ్మ, రోషారావు, వాసుదేవరెడ్డి, వెంకటేశ్వర్లు, మస్తాన్‌నాయక్, మోషే,శేషారావు, సుబ్బారావు, జైహింద్‌రెడ్డి, లీగల్ అడ్వైజరీ కమిటీ చీఫ్‌గా గడ్డి శ్రీనివాసులు ఎన్నికయ్యారు.

మోకాళ్లపై నిల్చొని కార్మికుల నిరసన

ప్రజాశక్తి-కనిగిరి

మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు పిసి.కేశవరావు డిమాండ్ చేశారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె గురువారం నాటికి రెండో రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా కార్మికులు మున్సిపల్ కార్యాలయం వద్ద మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీలో జనాభాకు తగ్గట్టుగా పారిశుధ్య కార్మికులు లేరని, అదనపు సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సంక్రాంతి కానుకలు ఇవ్వాలన్నారు. పనిముట్లు అందజేయాలన్నారు. దుస్తులు

మోకాళ్లపై నిల్చొని నిరసన తెలుపుతున్న కార్మికులు

పంపిణీ చేయాలన్నారు. చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలన్నారు. కార్మికులకు పిఎఫ్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు చార్లెస్, లక్ష్మయ్య, ప్రసాద్, సిఐటియు నాయకులు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ముండ్లమూరులో ప్రజాదర్బార్

ప్రజాశక్తి - ముండ్లమూరు

ముండ్లమూరులో గురువారం ప్రజా దర్బారు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ లక్ష్మి, మండల స్థాయి అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఐటి, విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌బాబు ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదే స్ఫూర్తితో ప్రజలకు మేలు జరిగే విధంగా అధికార యంత్రాంగం అప్రమత్తతతో పనిచేయాలన్నారు. ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అధికారులు బాధ్యతగా పనిచేస్తే రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. అనంతరం తొమ్మిది పంచాయతీలకు చెత్త

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న గొట్టిపాటి లక్ష్మి

సేకరణ ట్రాక్టర్లను డాక్టర్ కడియాల లలిత సాగర్‌తో కలిసి పంపిణీ చేశారు. 8 మందికి రూ.3,26,281 సహాయనిధి చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కూరపాటి శ్రీను, టిడిపి నాయకులు, క్లస్టర్లు, యూనిట్ మరియు బూత్ ఇన్‌ఛార్జులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలి : మంత్రి

ప్రజాశక్తి- కనిగిరి

ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరైన చెక్కులను బాధితులకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి శుక్రవారం అందజేశారు. స్థానిక అమరావతి గ్రౌండ్ లో 38 మంది లబ్ధిదారులకు రూ.24,26,532 చెక్కులను పంపిణీ చేశారు. ఇప్పటివరకు కనిగిరి నియోజకవర్గంలో 304 మంది లబ్ధిదారులకు రూ.3.16 కోట్లు విలువచేసే చెక్కులను పంపిణీ చేసినట్లు మంత్రి తెలిపారు. పేదలకు భరోసా కల్పించేలా ముఖ్యమంత్రి సహాయ నిధిని సిఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా అందజేస్తున్నారన్నారు. కార్పొరేట్ వైద్యశాలల్లో పేదలు వైద్య సేవలు పొందేలా ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా జీవించేందుకు సహాయం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ కేశవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కష్ణమోహన్

మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

రెడ్డి, తహశీల్దారు ఎవి. రవిశంకర్, టిడిపి పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, యూత్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, టిడిపి మండల అధ్యక్షుడు నంబుల వెంకటేశ్వర్లు, కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసరెడ్డి, నాయకులు ముచ్చుమారి చెంచిరెడ్డి, బాలు ఓబుల్ రెడ్డి, గంగవరపు నాగిరెడ్డి, అచ్చాల రవి, తమ్మినేని సురేంద్ర, నంబుల మాలకొండయ్య, పోతు కొండారెడ్డి, బేరి పుల్లారెడ్డి, ఐటిసి శ్రీనివాసులు, సిహెచ్.నాగార్జున యాదవ్ పాల్గొన్నారు.

గోవా మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాకల గ్రామపంచాయతీ పరిధిలోని పోతయ్య గారిపాలెంలో 144 గోవా మద్యం బాటిలను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ మేడికొండ శివకుమారి తెలిపారు. స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశం సిఐ వివరాలు వెల్లడించారు. పోతయ్యగారిపాలెం వద్ద బకింగ్ హామ్ కెనాల్ బ్రిడ్జి సంచరిస్తున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద గోవా మద్యం దొరికినట్లు వెల్లడించారు. వారి వద్ద దనుంచి 144 బాటిళ్లు, రెండు బైకులు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆమె తెలిపారు. నిందితులు చినగంజాం మండలం కోడూరి పాలానికి చెందిన ప్రళయ కావేరి జయంతి బాబు, నెల్లూరు జిల్లా విడవలూరు మండలం శ్రీరామ్ నగర్‌కు చెందిన జానా నాగార్జున, శింగరాయకొండ మండలం ఊళ్లపాలెం గ్రామానికి చెందిన ఆరవ పవన్ ను అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సిఐ తెలిపారు.

పొలం తగదాలో భార్యాభర్తలపై దాడి

ప్రజాశక్తి - గిద్దలూరు రూరల్

పొలాల విషయంలో అన్నదమ్ముల మధ్య చేసుకున్న ఘర్షణలో భార్యాభర్తలకు గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని పొదలకొండుపల్లెలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో శనివారపు రమణారెడ్డి వెంకటసుబ్బమ్మ దంపతులకు గాయాల య్యాయి. అందిన వివరాల ప్రకారం.. పొలం విషయంలో రమణారెడ్డి, ఆయన అన్న కుమారులతో గత కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో ఇంటి వద్ద నిద్రిస్తున్న రమణారెడ్డి, ఆయన భార్యపై దాడి చేశారు. ఈ ఘటనపై రమణా రెడ్డి కుమారుడు సాయి కుమార్ రెడ్డి ఫిర్యాదు చేశారు. క్షతగాత్రులను 108 వాహనంలో స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సొసైటీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన చింతల సుబ్బారావు

సొసైటీ అధ్యక్షునిగా 'చింతల'

ప్రజాశక్తి - నగరం

మండలంలోని నగరం సహకార సంఘం నూతన అధ్యక్షునిగా చింతల సుబ్బారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన మాట్లాడుతూ రెవెన్యూ స్టాంపులు శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆశీస్సులతో తనకు ఈ పదవి లభించిందని, మరో సారి మండల అధ్యక్షునిగా తనకు బాధ్యతలు అప్పగించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉండి రైతులకు కావలసిన వ్యవసాయ రుణాలు, ఎరువులు సకాలంలో అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి మత్తి భాస్కరరావు, మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, డైరెక్టర్ ఎన్‌వికె ప్రసాద్, మాజీ జడ్పిటిసి మేక వెంకట శివరామకృష్ణ, బిజెపి మండల అధ్యక్షుడు సురేష్, జడ్పిటిసి నాగమణి, డైరెక్టర్లు పమిడిపాముల వీరయ్య, తొలిచూరి నాగరాజు, లుక్క గుడారంకయ్య, అబ్దుల్ మునాఫ్, బెల్లంవారిపాలెం సర్పంచ్ శివరాం పాల్గొన్నారు.

ఎస్ఐని అభినందిస్తున్న సిఐ సుబ్బరాజు

బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ నరసింహ

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణ ఎస్ఐగా వి నరసింహ గురువారం స్థానిక పోలీసు స్టేషన్లో గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన ఎస్ఐలు వివిధ స్టేషనులకు బదిలీలు కాగా ఆ స్థానంలో అద్దంకి పోలీసు స్టేషన్‌కు ఎస్ఐగా వి నరసింహ బాపట్ల జిల్లాలో విఆర్‌లో ఉంటూ సాధారణ బదిలీల్లో భాగంగా వచ్చినట్లు తెలిపారు. గతంలో గుంటూరు, పల్నాడు జిల్లాలోని పలు స్టేషన్లో ఆయన విధులు నిర్వహించినట్లు తెలిపారు. నూతనంగా వచ్చిన ఎస్ఐని సీఐ సుబ్బరాజు అభినందించారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న సొసైటీ పాలకవర్గం

సొసైటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - మేదరమెట్ల

మండలంలోని రావినూతల పిఎసిఎస్ నూతన చైర్మన్ పూనాటి వెంకటరావు, సభ్యులుగా చేబ్రోలు నాగేశ్వరరావు, నాదెండ్ల తిరుపతిరావు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన చైర్మన్ మాట్లాడుతూ సొసైటీకి పూర్వపు వైభవాన్ని తీసుకొస్తామని అన్నారు. సభకు కారుసాల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. డాక్టర్ సుధయనాథ్, చేబ్రోలు వెంకట్రావు, మోపతి లక్ష్మీనారాయణ, ఏ కస్తూరి, కారుసాల గురు బాబు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక రోటరీ కార్యాలయంలో చట్టాలపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. సభలో రోటరీ అధ్యక్షులు బాచిన శివధర పూర్ణచంద్రరావు, సెక్రటరీ అలహరి హరి ప్రసాద్, ట్రెజరర్ గురుశేఖర్, మాజీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, న్యాయవాది చిన్ని మురళీకృష్ణ మాట్లాడారు. ప్రజలందరూ చట్ట ప్రకారం నడుచుకోవాలని చెప్పారు. లేని యెడల ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని తెలిపారు.

విద్యుత్ భారాలపై ప్రజలకు చైతన్యం కల్పించాలి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య

సమావేశంలో మాట్లాడుతున్న సిహెచ్ గంగయ్య

ప్రజాశక్తి - బాపట్ల

విద్యుత్ భారాలపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్ గంగయ్య అన్నారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య ప్రజా సంఘాల జిల్లా కార్యాలయంలో సిఐటియు జిల్లా నాయకులు కె శరత్ అధ్యక్షతన విద్యుత్ భారాలపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్మార్ట్ మీటర్స్ తక్షణమే ఆపాలని అన్నారు. బిగించిన స్మార్ట్ మీటర్లను వెంటనే తొలగించాలని కోరారు. ట్రుఆప్ చార్జీలు, ఇంధనం సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని అన్నారు. అదాని కంపెనీతో జరిగిన సెకీ ఒప్పందాలు రద్దు చేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసినట్లుగా విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరారు. రాష్ట్రంలో కూటమి, కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఆదేశంతో విద్యుత్ రంగం ప్రైవేటు పరం చేయడంలో భాగంగా స్మార్ట్ మీటర్లు బిగిచండానికి అనుమతి ఇచ్చిందని ఆరోపించారు. ఇది ప్రమాదకర చర్యని అన్నారు. నేడు విద్యుత్తు నిత్యవసరమైందని అన్నారు. విద్యుత్ సౌకర్యం కల్పించే బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. దీని ద్వారా దేశం అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ప్రయోజనాలను ఆదాని వంటి ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టి విద్యుత్ వినియోగదారులపై భారం మోపటం, అత్యధిక లాభాలకు కార్పొరేటర్లు చెల్లించడానికి సులువైన మార్గానికి బాటలు వేస్తున్నాయని అన్నారు. ఈ విధానం ప్రజలకు అత్యంత నష్టదాయకమని అన్నారు. అందుకే విద్యుత్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యం కావాలని అన్నారు. అధికారంలో లేనప్పుడు తెలుగుదేశం నాయకులు మీటర్లను పగలగొట్టండని పిలుపునిచ్చారని, ఒక దశలో మంత్రి నారా లోకేష్ స్వయంగా స్మార్ట్ మీటర్ పగలగొట్టిన దాఖలాలు ఉన్నాయని అన్నారు. ఇప్పుడు అదే మీటర్లు బిగించే బాధ్యత తీసుకోవటం దారుణమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కరెంటు బారాలపై ఏర్పడిన ప్రజా వేదిక ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి 22 వరకు మండల, పట్టణ స్థాయిలో రౌండ్ టేబుల్ సమావేశాలు జరపాలని, 23 నుండి 29 వరకు ఇంటింటి ప్రచారం, సంతకాల సేకరించాలని తీర్మానించారు. ఆగస్టు 5న విద్యుత్ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేయాలని తీర్మానం చేశారు. సమావేశంలో నల్లమడ రైతు సంఘం నాయకులు, విశ్రాంత ప్రొఫెసర్ కారుమంచి విజయ్ కుమార్, ప్రజా సంఘాల జిల్లా నాయకులు టి కృష్ణమోహన్, పి కొండయ్య, టి సుభాషిణి, స్పందన, కె నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ముండ్లమూరు : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యుత్ స్మార్ట్ మీటర్లు పెట్టి ప్రజల మీద విద్యుత్ ఛార్జీల భారాలు మోపటం అన్యాయమని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు అన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో సిపిఎం నాయకులు పంటా ఏడుకొండలు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికలకు ముందుగా తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచేదే లేదని, వీలైతే తగ్గిస్తామని చెప్పారని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ వ్యాపార సంస్థలు, ప్రభుత్వం సంస్థలకు ఈపాటికే స్మార్ట్ మీటర్లు పెట్టారని అన్నారు. సమావేశంలో సిపిఎం నాయకులు గాలి వెంకటేశ్వర్లు, బొమ్మతోటి రాజా రమేష్, సుబ్బారావు, హనుమయ్య, ఎస్‌కె మీరావళి, అంజయ్య పాల్గొన్నారు.

మార్టూరు : వ్యవసాయ సీజన్ ప్రారంభమై రైతులు మొక్కజొన్న సాగుకు మొగ్గు చూపుతున్నందున ప్రభుత్వం 50శాతం సబ్సిడీతో మొక్కజొన్న విత్తనాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా నాయకులు సిహెచ్ మజుందార్ కోరారు. సిపిఎం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పనులు కల్పించాలని కోరారు. వ్యవసాయానికి 9గంటలు విద్యుత్తు నిరంతరాయంగా ఇవ్వాలని అన్నారు. స్మార్ట్ మీటర్లు విరమించుకోవాలని, ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. గతంలో రెవెన్యూ రీ సర్వేలు తప్పులు తడక చేసి ఎక్కువ మందికి జాయింట్ ఎల్‌పిఎంలు ఇచ్చినందు వల్ల రైతులు బ్యాంకులో రుణం పొందలేకపోతున్నారని అన్నారు. రెవిన్యూ అధికారులే తప్పులు చేసి మరల చలానాలకు డబ్బులు అడుగుతున్నారని అన్నారు. సమావేశంలో సిపిఎం నాయకులు కె రామకోటేశ్వరావు, మార్టూరు, వరపర్ల సిపిఎం కార్యదర్శులు వై రాంబాబు, గఫూర్, బి హనుమంతరావు, బి సూరిబాబు, ఇబ్రహీం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు కె ఆంజనేయులు

సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం

మాట్లాడుతున్న ఇంజనీరింగ్ వర్కర్స్ అధ్యక్షులు ప్రభాకరరావు

ప్రజాశక్తి - రేపల్లె

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదని మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అధ్యక్షులు డి ప్రభాకరరావు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా స్థానిక పురపాలక కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో కార్మికులు నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది 17రోజుల సమ్మె ఒప్పందాలు అమలు చేస్తుందని, వేతనాలు పెరుగుతాయని కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా ఆశతో ఎదురు చూశారని అన్నారు. ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెంచాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ కార్మికులతో చర్చలు జరిపి సమస్య పరిష్కరించాలని అన్నారు. ఇంజనీరింగ్, వాటర్, పార్క్, స్ట్రీట్ లైట్, వెహికల్ డిపో, మెకానిక్, కంప్యూటర్ ఆపరేటర్స్ వర్కర్స్ అందరికి ఇతరులకు అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని కోరారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం, జిఒ నెంబర్ 36 ప్రకారం రూ.24,500 వేతనం అమలు చేయాలని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటం ఉధృతం చేస్తూ నిరసనలు తెలుపుతామని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎన్ రవిబాబు, కోశాధికారి కె రాఘవేంద్రరావు, మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ నాయకులు శివ, రవి, శ్రీను, సుబ్బారావు, సుధాకర్, వాసు పాల్గొన్నారు.

అద్దంకి : కార్మికుల డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగుతుందని, సిఐటియు అనంబంధ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఛలో సిఅండ్ డిఎంఎ కార్యాలయం కార్యక్రమం చేపట్టనున్నట్లు సిఐటియు నాయకులు ప్రకటించారు. గత 5 రోజులుగా మున్సిపల్ కార్మికులు సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిఐటియు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు మాట్లాడారు. స్వచ్ఛ భారత్ అవార్డు కేంద్రం నుండి తీసుకుంటున్న అధికార యంత్రాంగం ఆ అవార్డు రావటానికి కారణమైన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి ఎస్. జ్యోతిబసు, కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎ జాన్‌బాబు, కొర్నెపాటి శ్రీనివాసరావు, ధనాల వెంకట్రావు, ఎటిఎం నాగరాజు, కె నాగేంద్రబాబు, టి తిరుపతమ్మ, వరలక్ష్మి, పి శ్రీనివాసరావు, టి చిన్నా, దుర్గారావు, బొగ్గు నాగరాజు, దుర్గయ్య, సంజీవరాయుడు, ఓబులపతి, వీరాస్వామి, అంకమ్మరావు, సుబ్బరాయుడు, ఆనందరావు, గణేష్, వెంగమ్మ, ఆర్ వేణు, చంద్రశేఖర్, శివప్రసాద్, జలసూత్రం నాగరాజు, సిఐటియు నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, బూరగ వెంకటేశ్వర్లు, ఎం రవి, వేముల దుర్గారావు, పల్లె కృష్ణ, డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఆందోళనలో అద్దంకి ఇంజనీరింగ్ కార్మికులు

చైర్మన్, వైస్ చైర్మన్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

అభివృద్ధి కోసం కలిసి పయనిద్దాం

ప్రజాశక్తి- చీరాల

రాజకీయ రంగంలో జరిగే పరిణామాలు ఒక్కోసారి బావోద్వేగంకు గురి కావటం, ఆ సమయంలో మాజీ చైర్మన్ కాని, కౌన్సిల్ సభ్యులు గాని కొంత అసహనంతో మాట్లాడి ఉండటం జరిగి నొప్పించి ఉండవచ్చని, అయితే గతంలో జరిగిన పరిణామాలు విడచిపెట్టి మంచి వాతావరణంలో పట్టణ అభివృద్ధికి కలసికట్టుగా పనిచేద్దామని శాసన సభ్యులు ఎంఎం కొండయ్య అన్నారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో వైస్ చైర్మన్ ఎన్నిక గురువారం నిర్వహించారు. 18వ వార్డు కౌన్సిలర్ పొత్తూరి సుబ్బయ్యను ప్రతిపాదించగా కౌన్సిలర్ గుంటూరు ప్రభాకరరావు బలపర్చారు. కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికకు ప్రిసైడింగ్ అధికారిగా ఉన్న ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, ఎన్నికల అధికారి డిఆర్ఒ గంగాధర్ గౌడ్ నూతనంగా ఎన్నికైన వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్యకు నియామక పత్రం అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన చైర్మన్ మించాల సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్యను ఎమ్మెల్యే కొండయ్య, నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి మహేందర్ నాథ్, కౌన్సిలర్లతో కలిసి పూలమాల, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కమిషనర్ అబ్దుల్ రషీద్, మేనేజర్ శ్రీనివాసన్, సుచెంద్ర పాల్గొన్నారు.

కొండమంజులూరులో నేత్రదానం

ప్రజాశక్తి - ఇంకొల్లు

కొండ మంజులూరు మాజీ సర్పంచ్ రావుల కోటేశ్వరరావు మృతి చెందగా కుటుంబ సభ్యులు ఆయన కళ్ళను దానం చేశారు. గుంటూరు పెద్దకాకానికి శంకర్ నేత్రవైద్యశాల వైద్యులు ఆయన కార్నియా గురువారం సేకరించారు. కుటుంబ సభ్యులను నేత్ర, అవయవ దాన కమిటీ సభ్యులు జెట్టి వెంకటేశ్వర్లు, సోమేపల్లి రామ్మోహనరావు, మొహమ్మద్ రఫీ అభినందించారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్

'క్విస్'లో ఓరియంటేషన్ ప్రోగ్రామ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో లేటరల్ ఎంట్రీ విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రామ్ (స్వాగత కార్యక్రమం) గురువారం నిర్వహించారు. పాలిటెక్నిక్ పూర్తి చేసుకుని నేరుగా బీటెక్ రెండో సంవత్సరంలోకి చేరే విద్యార్థులకు స్వాగతం చెప్తూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కళాశాల ప్రాంగణంలోని రామానుజన్ సెమినార్ హాలులో ఓరియెంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేక ఆహ్వానం పలుకుతూ కాలేజి విధివిధానాలు, సిలబస్ తదితర అంశాల గురించి వివరించారు. కార్యక్రమానికి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ.. క్విస్ ఇంజనీరింగ్ కళాశాలను ఎంచుకోవడం సరైన నిర్ణయం అని అన్నారు. అనంతరం కాలేజి గురించి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వివరించారు. కళాశాలలో జరిగే ప్రత్యేక తరగతుల గురించి, యాజమాన్యం విద్యార్థులకు అందిస్తున్న వివిధ కోర్సుల గురించి వివరించిన ఆయన... వివిధ డిపార్ట్ మెంట్ల డీన్ లు, హెచ్ వోడీలను విద్యార్థులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కళాశాల డీన్ అకడమిక్స్ డాక్టర్ మెహర్.. కళాశాల నియమ నిబంధనలు, సిలబస్, పరీక్షల విధానం, హాజరు నిబంధనలు మొదలైన వాటి గురించి వివరించారు. అనంతరం కళాశాల భవనాలు, తరగతి గదులు, ల్యాబ్ లు సందర్శించి, వాటి గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొత్తగా వచ్చిన విద్యార్థులకు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల రెండో ఏడాది అకడమిక్ కో – ఆర్డినేటర్ డాక్టర్ శేషారావు కార్యక్రమాన్ని పర్యవేక్షించగా.. కళాశాల స్టూడెంట్స్ డీన్ డాక్టర్ జే. శ్రీనివాసరావు, ట్రైనింగ్ ప్లేస్ మెంట్స్ డీన్ డాక్టర్ జగదీశ్, క్వాలిటీ డీన్ డాక్టర్ వెంకట ప్రశాంత్, సీఎస్ సీడీఈ డైరెక్టర్ డాక్టర్ భార్గవ్, కల్చరల్స్, ఎన్ ఎస్ ఎస్ డీన్ డాక్టర్ నవనీత కష్ణన్, హెచ్ వోడీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

డీఈఈసెట్ కౌన్సిలింగ్ ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రకాశం జిల్లా మైనంపాడు ప్రభుత్వ డైట్‌లో డీఈఈసెట్-2025 కౌన్సిలింగ్ గురువారం నాడు డైట్ ప్రిన్సిపల్ సామా సుబ్బారావు ప్రారంభించారు. కన్వీనర్ నోటిఫికేషన్ నం. 555/ం3/డీసెట్ 2025 ప్రకారం జూలై 17 నుంచి 22 వరకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు.తెలుగు, ఇంగ్లిష్ మీడియం అభ్యర్థుల కోసం రెండు విడతలుగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్లు పరిశీలించిన తర్వాతే ఫైనల్ అడ్మిషన్ లెటర్ అందించనున్నట్లు తెలిపారు..ప్రకాశం జిల్లాకు చెందిన మైనంపాడు డైట్‌తో పాటు దర్శి, కనిగిరి ప్రైవేట్ డైట్‌లకు కూడా ఇక్కడే వెరిఫికేషన్ నిర్వహిస్తున్నామన్నారు . కాగా మొదటి రోజు నలుగురు అభ్యర్థులకు సీట్లు కేటాయించిన్నట్లు తెలిపారు..

22 నుంచి అధునాతన తపాలా సేవలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రకాశం డివిజన్ పరిధిలోని తపాలా సేవల్లో పెద్ద మార్పు జరగనుంది. వినియోగదారులు ఇకపై ఇంటి నుంచే తపాలా సేవలను పొందేలా ఆధునిక సాంకేతికతను ఈ నెల 22వ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు పోస్టల్ సీనియర్ సూపరింటెండెంట్ మొహమ్మద్ జాఫర్ సాధిక్ గురువారం నాడు తెలిపారు. సేవల్లో సామర్థ్యం పెంచడం, చరవాణి ద్వారా ఆర్థిక, భీమా, బ్యాంకింగ్ లావాదేవీలు సులభతరం చేయడం, మెరుగైన ట్రాకింగ్ సౌకర్యం అందించడం ఈ ఆధునికీకరణ లక్ష్యమని వివరించారు. ప్రకాశం డివిజన్‌లోని 452 తపాలా కార్యాలయాల్లో ఈ విధానం అమలు కానున్నట్లు తెలిపారు.ఈ మార్పులు అమలులో భాగంగా ఈ నెల 19 నుండి 21 వరకు తపాలా కార్యాలయాల్లో సేవలు తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు తెలిపారు. జూలై 22 నుండి అన్ని తపాలా కార్యాలయాలు పున్ణ ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

ఒంగోలులో బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - ఒంగోలుసిటీ

భారత సైన్యంలో అహిర్ రెజిమెంట్ (యాదవ్ రెజిమెంట్) పునరుద్ధరణకు డిమాండ్ చేస్తూ ఒంగోలు నగరంలో యాదవుల ఆధ్వర్యంలో గురువారం భారీ బైక్, కార్ల ర్యాలీ నిర్వహించారు. పెళ్లూరు గంగమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలతో ప్రారంభమైన ఈ ర్యాలీ నగరం లో ప్రధాన వీధుల్లో సాగింది. యాదవ రేజిమెంట్ రాష్ట్ర అధ్యక్షులు మహేశ్వరి యాదవ్, జిల్లా అధ్యక్షుడు బొట్లా సుబ్బారావు, జోన్ అధ్యక్షురాలు నాగమల్లేశ్వరి యాదవ్ తదితరులు మాట్లాడారు.

కారంచేడు మృతవీరులను స్మరించుకుందాం

- సామాజిక ఉద్యమంలో భాగస్వామ్యం అవుదాం
- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురామ్

మాట్లాడుతున్న రఘురామ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

1985 జూలై 17న కారంచేడు గ్రామంలో మాదిగలపై అగ్రకుల భూస్వాములు జరిపిన మారణ కాండ దళిత ఉద్యమానికి దిక్సూచిగా నిలిచిందని కెవిపిఎస్ నాయకులు పేర్కొన్నారు. కారంచేడు మారణ కాండకు 40 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు ఎల్ బిజీ భవన్‌లో నివాళి సభ ఏర్పాటుచేశారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు అట్లూరి రాఘవులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురామ్ మాట్లాడుతూ కారంచేడు ఘటన దేశ వ్యాప్తంగా దళితుల ఆత్మగౌరవ పోరాటాలకు ప్రేరణగా నిలిచి, దళితుల రాజకీయ ప్రాధాన్యతను పెంచిందన్నారు. నాటి ఘటనలో ప్రభుత్వ ఆంక్షలు ఎదుర్కొని దళిత నాయకులు తేళ్ళ జడ్సన్, దుడ్డు భాస్కరరావు ప్రలోభాలకు లొంగకుండా సాక్ష్యాలను సమకూర్చి, నేరస్థులకు శిక్షలు వేయించారని గుర్తుచేశారు. అయితే నేటి బిజెపి ప్రభుత్వం దళితులను చీల్చి వేయడానికి ప్రయత్నిస్తోందని, దళితుల రక్షణకు ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ బొమ్మ ఊరేగింపులు కూడా కొన్ని ప్రాంతాల్లో అడ్డుకుంటున్న సంఘటనలు ఇలాగే కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు వి.మోజేష్, టి.రామారావు మాట్లాడుతూ, నేటికీ కారంచేడు లాంటి దుర్ఘటనలు దేశంలో పునరావతం అవుతున్నాయని, దళితులు ఐక్యంగా నిలిచి ప్రతిఘటన ద్వారా మాత్రమే తమ హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కారంచేడు మతవీరులకు నిజమైన నివాళి అంటే దాడులు, హత్యలు, అత్యాచారాలు జరిగే సందర్భాల్లో బాధితుల పక్షాన నిలిచి పోరాడటమేనని చెప్పారు. కార్యక్రమంలో కెవిపిఎస్ బాధ్యులు గడ్డం సాల్మన్, దాసరి రక్షణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాఉద్యమాల బలోపేతమే నివాళి

పీడిత, తాడిత, ఆత్మ గౌరవ ప్రజా ఉద్యమాల బలోపేతమే కారంచేడు మృతవీరులకు నిజమైన నివాళి అని ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. కారంచేడు మృతవీరుల 40 వర్ధంతి కార్యక్రమం గురువారం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఒంగోలులోని మంచి పుస్తకం షాపు వద్ద కారంచేడు మృతవీరులకు ఘనంగా నివాళులర్పించారు. సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, ఒపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్‌రావు, జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, కెఎన్‌పిఎస్ జిల్లా కార్యదర్శి ఎం జార్జి, గిరిజన హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పేరం సత్యం పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల


శిలాఫలకం పరిశీలిస్తున్న శ్యామల

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

కూటమి ప్రభుత్వంలో ఈ ఏడాది అభివృద్ధి శూన్యమని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరే శ్యామల అన్నారు. గురువారం ఆమె పెద్దదోర్నాల వచ్చారు. అనంతరం కటకానిపల్లిలో వైసిపి ప్రభుత్వం హయాంలో రూ.48 కోట్ల వ్యయంతో మంజూరై పనులు ప్రారంభించిన గిరిజన సూపర్ స్పెషాలిటీ వైద్యశాల పనులను సందర్శించారు. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఏడాది కాలంలో పనులు నామమాత్రంగా జరిగాయని ఆరోపించారు. సూపర్ స్పెషాలిటీ వైద్యశాల నిర్మాణం పూర్తయి అందుబాటులోనికి వస్తే గిరిజనులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అదేవిధంగా ఇతర వర్గాలకు కూడా ఉపయోగపడుతుందని చెప్పారు. కానీ ఆ దిశగా కూటమి ప్రభుత్వం పనులు చేపట్టలేదని విమర్శించారు. అనంతరం ఆమె వెలుగొండ ప్రాజెక్టు సొరంగ మార్గాలను పరిశీలించారు. గతంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి ఉన్న సమయంలో వెలుగొండ ప్రాజెక్టు పనులు వేగవంతంగా జరిగాయని చెప్పారు. ఈ ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. వెలిగొండ ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే పశ్చిమ ప్రకాశం సస్యశ్యామలమవుతుందని అన్నారు. అలాగే నిర్వాసితులకు ఆర్‌ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కాలువలకు నీటిని వదలాలని వివరించారు. సూపర్ సిక్స్ పథకాలతో అభివృద్ధి చేస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కారని చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలను చైతన్యవంతులను చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గంటా వెంకటరమణారెడ్డి, గుమ్మ యల్లేష్ యాదవ్, భూపాల్‌రెడ్డి, లాలు నాయక్, కృష్ణారెడ్డి, షేక్షావలి, ఎంపిటిసి మల్లేశ్వరితో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిఎస్సీ 2003 ఉపాధ్యాయుల ధర్నాకు

యుటిఎఫ్ మద్దతు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

డిఎస్సీ 2003 ద్వారా నియమితులైన ఉపాధ్యాయుల పాతపెన్షన్ పునరుద్ధరణకు సంబంధించి ఈ నెల 18న బంగోలు జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న ధర్నాకు యుటిఎఫ్ ప్రకాశం జిల్లా కమిటీ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు ఎస్ కె అబ్దుల్ హై, జిల్లా ప్రధాన కార్యదర్శి డి వీరాంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డిఎస్సీ 2003 నియామక ప్రక్రియ సెప్టెంబర్ 1, 2004కు ముందే ప్రారంభమై పరీక్షలు నిర్వహించబడిన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వ మేమో నంబర్ 57 ప్రకారం వీరు పాత పెన్షన్ (ఒపిఎస్)కు అర్హులని స్పష్టమైనట్లు తెలిపారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వాయిదాలు వేస్తూ డిఎస్సీ 2003 ఉపాధ్యాయుల జీవితాలతో చెలగాటం ఆడుతోంది అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

పాత పెన్షన్ కోసం ఇప్పటికే ప్రభుత్వానికి పలు సార్లు వినతులు సమర్పించినప్పటికీ పరిష్కారం చూపకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అవసరమైతే మరింత తీవ్రంగా పోరాటం చేపట్టడానికి కూడా యుటిఎఫ్ వెనకాడదని స్పష్టం చేశారు. డిఎస్సీ 2003 ఉపాధ్యాయులు చేపట్టనున్న ఈ సమ్మెకు యుటిఎఫ్ ప్రకాశం జిల్లా తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు.

సమస్యల పరిష్కారానికే 'ప్రజావాణి'

- సమస్యలపై 48 గంటల్లో పరిష్కారం
- ఎమ్మెల్యే దామచర్ల

ప్రజావాణి పోస్ట్‌బాక్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా డిజెఆర్ ప్రజా వాణి కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పేర్కొన్నారు. ఒంగోలు కొత్తపట్నం బస్టాండ్ సెంటర్‌లో గురువారం డిజెఆర్ ప్రజా వాణి పోస్ట్ బాక్స్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ దైనందిన జీవితంలో ప్రజలు పలు రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారన్నరు. ప్రజలు తనను కలవటానికి, సమస్యలు చెప్పుకోవటానికి ఇబ్బందులు పడుతుంటాన్ని గమనించి ప్రజా వాణి పేరిట పోస్ట్ బాక్స్‌లు నగరంలోని ప్రధాన కేంద్రాలు కొత్తపట్నం బస్టాండ్, రంగారాయుడు చెరువు, అద్దంకి బస్టాండ్ సెంటర్‌లలో ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు వారి సమస్యలతో పాటు అధికారుల అవినీతిపై అర్జీలు ఇవ్వవచ్చన్నారు. ఎమ్మెల్యేగా తనపై కూడా టిడిపి నాయకులు ఫిర్యాదులు పంపవచ్చన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించేలా బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రజా వాణి పోస్ట్ బాక్స్ ద్వారా ప్రజలు ఇచ్చిన సమస్యలను 48 గంటలలో పరిష్కారం చూపుతామన్నారు. ఈ అవకాశాన్ని ఒంగోలు నియోజకవర్గ ప్రజానీకం వినియోగించుకోవాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు టివి శ్రీరామమూర్తి, వై.శశికాంత్ భూషణ్, , పెద్దిరెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డి, షేక్ కఫిల్ బాషా, టిడిపి ఒంగోలు అధ్యక్షులు బండారు మదన్, ప్రధాన కార్యదర్శి బోడపాటి వెంకట్, కార్పొరేటర్లు దాచర్ల వెంకట రమణయ్య, ఆదిపూడి శంకర శాండిల్య, అంబూరి శ్రీనివాసరావు, సంద్రపాటి వర్డ్‌వర్త్, తెలుగు మహిళ ఒంగోలు నగర అధ్యక్షురాలు పెద్దిశెట్టి వరలక్ష్మి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీలు ప్రథమ చికిత్సకు మాత్రమే పరిమితం

- అవగాహన లేని వైద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడొద్దు
- ఆర్‌ఎంపీల సమావేశంలో జిల్లా వైద్యాధికారి విజయమ్మ

ప్రజాశక్తి - బాపట్ల

రిజిస్టర్ మెడికల్ ప్రాక్టీషనర్ (ఆర్‌ఎంపీ)లు ప్రథమ చికిత్సలు మాత్రమే చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్జీఒ హోంలో ఆర్‌ఎంపీలతో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లా స్థాయిలో పలువురు ఆర్‌ఎంపీలు చేసే వైద్య విధానాలపై అనేక ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. ఆర్‌ఎంపీలు కేవలం ప్రథమ చికిత్సకు మాత్రమే పరిమితం కావాలని అన్నారు. సైలైన్లు పెట్టడం, చిన్న పాటి శస్త్ర చికిత్సలు, ఇతర వైద్యం చేయడం వంటివి చేయరాదని అన్నారు. గ్రామాల్లో అనేక ఆరోగ్య సమస్యలతో వారి వద్దకు వచ్చిన ప్రజలకు ప్రాథమిక

మాట్లాడుతున్న డిఎం అండ్ హెచ్‌ఒ విజయమ్మ

చికిత్స నిర్వహించి ప్రభుత్వం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం, అర్బన్ హెల్త్ సెంటర్లకు వైద్యం కోసం పంపాలని అన్నారు. ఆర్‌ఎంపీలు ప్రథమ చికిత్స కేంద్రం అని బోర్డు పెట్టుకుని సెలైన్ పెట్టడం, కాన్పులు సైతం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. అవగాహన లేని వైద్యం చేస్తూ పేషంట్ల ప్రాణాపాయ స్థితికి దారి తీసే వరకు తెచ్చు కోవద్దని అన్నారు. పలుచోట్ల ఆర్‌ఎంపీలు చేస్తున్న అర్హతలేని, తెలిసి తెలియని వైద్యం పట్ల తమకు కోకొల్లలుగా ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. ఇటీవల పిట్టలవానిపాలెంలో జరిగిన ఓ సంఘటనను గుర్తు చేశారు. వైద్యం వికటించి ఏదైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ప్రజలకు వైద్యం అందించేందుకు ప్రభుత్వ వైద్యశాలలు, ఆశాలు, ఎఎన్‌ఎం లు ఉన్నారని అన్నారు. తమ పరిధిని అతిక్రమించి వైద్యం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడ బోమని హెచ్చరించారు. సమావేశంలో ఆర్‌ఎంపిఇ సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్, మహబూబ్ బేగ్, బాపట్ల, చీరాల, అద్దంకి, రేపల్లె, వేమూరు, పర్చూరు నియోజకవర్గాల పరిధిలోని ఆర్‌ఎంపీలు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి - బాపట్ల

ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. తమ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం పట్టణంలో 18, 31వ వార్డులు, నరాలశెట్టి పాలెంలో గురువారం నిర్వహించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరాలనే లక్ష్యంతో కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబిరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాత జయప్రకాష్ నారాయణ, టిడిపి పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, హనీఫ్, మాజీ కౌన్సిలర్ యక్కలదీవి నాగరాజు, బూర్లె రామ సుబ్బారావు పాల్గొన్నారు.

పరీక్షలు చేస్తున్న మహిళా మండలి ప్రతినిధులు

హెపటైటిస్ బి, సి నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి - చిన్నగంజాం

స్థానిక ఉన్నత పాఠశాల్లో చీరాల మహిళా మండలి ఆధ్వర్యంలో హెపటైటిస్ బి, సి నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు ప్రాజెక్టు నిర్వాహకుడు వెంకట్రావు గురువారం తెలిపారు. బాపట్ల జిల్లా ఎయిడ్స్ నియంత్రణ శాఖ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సమితి ఆదేశాల మేరకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ హెపటైటిస్ పరీక్షల్లో నెగటివ్‌గా నిర్ధారణ అయిన వారికి హెపటైటిస్ బి వ్యాక్సిన్ ఇవ్వనున్నట్లు కార్యక్రమంలో మహిళా మండలి ప్రతినిధులు, ప్రాజెక్ట్ మేనేజర్ కె వెంకటరావు, సీయోనుకుమారి, జ్యోతి, సంధ్యారాణి, దానామ్మ, దివ్యబాను, విజయ్, శిరీష, శ్రీగీత పాల్గొన్నారు.

ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది

ఉపాధ్యాయునికి ఘన సన్మానం

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని కోటపాడు జెడ్‌పి ఉన్నత పాఠశాల నుండి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు తోట శ్రీహరి బాబును ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు గురువారం ఘనంగా సత్కరించారు. శ్రీహరి బాబు గత 8ఏళ్ల పాటు పాఠశాలలో పని చేశారు. విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పడంతో పాటు మంచి విద్యా బోధన చేసి పలువురి మన్ననలు పొందారు. హెచ్‌ఎం వేణుబాబు మాట్లాడుతూ పాఠశాలలో శ్రీహరి బాబు సేవలు చిరస్మరణీ యమని ప్రశంసించారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు.

డిప్యూటీ ఎంపిడిఒగా రామకృష్ణ

ప్రజాశక్తి - బాపట్ల

మండల ప్రజా పరిషత్ డిప్యూటీ ఎంపిడిఓగా జి రామకృష్ణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఒంగోలు డిపిఒ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ పదోన్నతిపై డిప్యూటీ ఎంపిడిఓగా బాపట్లకు బదిలీపై వచ్చారు. సిబ్బంది ఆహ్వానం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు.ం

అంగన్‌వాడీ సేవలు వివరిస్తూ ర్యాలీ

ప్రజాశక్తి - సంతమాగులూరు

బాలికలకు 18ఏళ్లు నిండే వరకు వివాహాలు చేయవద్దని సిడిపిఓ డి సుధ తెలిపారు. మండలంలోని నెహ్రూ నగర్ ఎస్‌టి తండాలో అంగన్‌వాడీ కేంద్రం పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్న సేవల పట్ల గురువారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఎం సుష్మారాణి, మహిళా పోలీస్ వనజ, స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, తల్లులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలన లక్ష్యంగా 'పి-4'

మాట్లాడుతున్న ఎంపిడిఒ బాబురావు

ప్రజాశక్తి - బాపట్ల

పేదరిక నిర్మూలనే పి-4 లక్ష్యంగా నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని ఎంపిడిఓ బి బాబురావు అన్నారు. స్థానిక ఎంపిడి కార్యాలయంలో జరిగిన పి4 మార్గదర్శకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నూటికి 20మంది పేద ప్రజలు నివసిస్తున్నారని, వారిని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే దిశగా ఆర్థిక సహాయంతో పాటు సలహాలు సూచనలిచ్చి ప్రోత్సాహం అందించడమే మార్గదర్శకుల లక్ష్యమని అన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మంగా అమలు చేస్తున్న పథకానికి ప్రజల భాగస్వామ్యం ప్రధానమని అన్నారు. పబ్లిక్, ప్రైవేట్ రంగానికి సంబంధించిన సంస్థలు, వ్యక్తులు ఈ పథకంలో క్రియాశీలక పాత్ర పోషించాలని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ జి రామకృష్ణ, పరిపాలన అధికారి చక్రధర్, మార్గదర్షకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సంతమాగులూరు : ప్రభుత్వ, ప్రైవేట్ ప్రజల భాగస్వామ్యంతో పి -4 అమలు చేయాలని ఎఎంసి చైర్మన్ తేలప్రోలు రమేష్ తెలిపారు. మండల పరిషత్ సమావేశం హాలులో మార్గదర్శుల అవగాహన సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి అభివృద్ధి, ప్రతి జీవితానికి ప్రగతి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో చేవూరి వాసురెడ్డి, ఆలూరి శ్రీనివాసరావు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వైద్యశాలకు నూతన భవన నిర్మాణం

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని ఉప్పుటూరులో శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ హోమియో వైద్యశాల భవనం స్థానంలో నూతన భవన నిర్మాణం చేపడుతున్నట్లు హోమియో వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. పాత భవనాన్ని ప్రోక్లైన్ సహాయంతో గురువారం పడగొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు ప్రభుత్వ హోమియో వైద్యశాల నూతన భవన నిర్మాణానికి రూ.10 లక్షలు జడ్పీ నిధులు మంజూరు చేయించారని చెప్పారు. ఇందులో భాగంగా పాత భవనాన్ని తొలగిస్తున్నట్లు తెలిపారు. మూడు నెలల్లో వైద్యశాల భవన పునర్నిర్మాణం పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారని చెప్పారు. ప్రస్తుతం పంచాయతీ కార్యాలయంలో వైద్యశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు హోమియోపతి సేవలు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాలేరు ఆంజనేయులు, పాలేరు సుబ్బయ్య, ఆదినారాయణ, హనుమంతరావు పాల్గొన్నారు.

సేవలు ఘనం - వసతులు శూన్యం

- గాలి వస్తే గలగల, వాన వస్తే వలవల
- శిథిలావస్థకు చేరిన దగ్గుబాడు పశు వైద్యశాల

ప్రజాశక్తి - కారంచేడు

మండలంలో గత 49ఏళ్ల పశువులకు వైద్య సేవలు అందిస్తున్న దగ్గుబాడు పశువైద్యశాల ప్రస్తుతం కూలడానికి సిద్ధంగా ఉంది. 1976లో అప్పటి గ్రామ సర్పంచి మన్నే రామమూర్తి పదవీకాలంలో ఉన్నప్పుడు ఈ వైద్యశాల నిర్మాణం చేశారు. అప్పటి నుండి ఇప్పటి వరకు నిరంతరాయంగా వైద్య సేవలు అందిస్తున్న పశు వైద్యశాల ప్రస్తుతం కూలడానికి సిద్ధంగా ఉంది. భవనంపై పెచ్చులు ఊడి తల మీద ఎప్పుడు పడతాయని పనిచేసే వైద్యులు, సిబ్బంది భయంతో భవనంలోకి వెళ్లడం మానేశారు. ఆరు బయట నుంచి తమ సేవలు అందిస్తున్నారు. ప్రధాన వైద్యుడు కూర్చునే కార్యాలయం కూడా కూల డానికి సిద్ధంగా ఉంది. పశువులకు అందించే వివిధ రకాల మందులు నిల్వ చేసుకుంటానికి ఉన్న గది కూడా పూర్తిగా శిథిలమైంది. దీంతో వైద్యులు తమ వైద్య సేవలు నిత్యం అందిస్తున్న ఆసుపత్రిలో వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం అక్కడ పనిచేసే సిబ్బందికి మరుగు దొడ్లు కూడా లేని పరిస్థితి ఉంది. ఒక మోస్తరు వర్షం పడిందా అంతే సంగతులు. భవనం స్లాబు లోనుంచి వర్షపు నీరు లోపలికి ప్రవేశించి పశువైద్యానికి సంబంధించిన పరికరాలు,

శిథిలావస్థలో ఉన్న పశువైద్యశాల

మందులు తడిచిపోతున్న పరిస్థితి ఇక్కడ కనిపిస్తోంది. ప్రతిరోజు ఈ వైద్యశాల్లో 10 నుండి 15 పశువులకు తమ వైద్య సేవలు అందిస్తుంటారు. ప్రస్తుతం శిథిలావస్థకు చేరి వైద్యులకు ఇబ్బందికరంగా మారిందని, భవనం చుట్టుపక్కల రహదారులు ఎత్తు పెరగడంతో ప్రస్తుత భవనం రోడ్డుకి ఐదడుగుల దిగువున ఉండి పోయింది. దీంతో వర్షం పడిందంటే పశు వైద్యశాల మొత్తం నీటి మడుగులా మారిపోయి పసు వైద్యానికి ఇబ్బందికరంగా మారుతున్న సందర్భాలు ఉన్నాయి. సంబంధిత అధికారులు వెంటనే కలుగ చేసుకొని అదే ప్రాంతంలో నూతన వైద్యశాల నిర్మాణం చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

రుధిరక్షేత్రం వద్ద మృతవీరులకు నివాళులర్పిస్తున్న నేతలు

మారణకాండకు 40 ఏళ్లు

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని విజయనగరకాలనీలోని రుధిరక్షేత్రం వద్ద కారంచేడు మృత వీరుల 40వ సంస్మరణ సభ గురువారం నిర్వహించారు. దళిత, బహుజన, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కాలనీ నుండి ర్యాలీ అనంతరం రుధిరక్షేత్రంకు చేరుకున్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు, బీఎస్పీ అధ్యక్షులు బక్క పరంజ్యోతి, మాజీ ఎమ్మెల్యే లకే రాజారావు, మున్నంగి లక్ష్మయ్య, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు మాట్లాడారు. కారంచేడు ఉద్యమం దేశంలో దళితుల శబ్దంగా మారి ఎంతో మందికి నాయకత్వ బీజాన్ని నాటిందని అన్నారు. దళిత సామాజిక ఉద్యమానికి కారంచేడు దళిత ఉధ్యమం పునాది వేసిందని అన్నారు. ఎమ్మార్పీఎస్ నిర్మాణానికి కారంచేడు ఉద్యమం మౌలిక బలమైందని, అగ్రకుల దౌర్జన్యాలను అడ్డుకున్న సంఘటనగా చరిత్రలో నిలిచిపోయిందని తెలిపారు. మానవ హక్కులు, ఆత్మగౌరవ ఉద్యమాలకు ప్రేరణగా నిలిచిందని పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ ఆశయాల ప్రకారం మృతవీరుల త్యాగాన్ని గౌరవిస్తూ వారి బాటలో నడవాలని కోరారు. కార్యక్రమంలో నాస్తిక సమాజ ప్రతినిధి బైరీ నరేష్, దళిత కవి జూపాక సుభద్ర, కవులు కొరివి వినాయక్ కుమార్, విసికె రాష్ట్ర అధ్యక్షుడు ఎన్‌జె విద్యాసాగర్, నీలం నాగేంద్రరావు, సిర్రా భగత్ సింగ్, దుడ్డు సుందరరావు, వై కోటేశ్వరరావు, బుడంగుంట్ల లక్ష్మీనరసయ్య, గొర్రెపాటి రవికుమార్, చుండూరు వాసు, దామర్ల శ్రీకృష్ణ, జూలియన్, శీలం రవి, కోటి ఇమ్మానుయేల్, సవనం సామ్యూల్, సీనియర్ నాయకులు దుడ్డు భాస్కరరావు, తేళ్ల సుబ్బారావు, తేళ్ల లక్ష్మీ ప్రసాద్, తేళ్ల దేవదానం, దుడ్డు ఏసుపాదం పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థుల పరిచయ వేదిక

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థుల పరిచయ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ప్రిన్సిపాల్ కె జగదీష్ బాబు మాట్లాడుతూ తమ కాలేజీలో చేరటం విద్యార్థులకు ఒక గొప్ప అవకాశమని అన్నారు. డైరెక్టర్ సి సుబ్బారావు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎన్ పూర్ణచంద్రరావు, ప్రొఫెసర్ ఎస్ అమరనాథ్ బాబు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు ప్రారంభం

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతవరంలో హౌస్ హోల్డ్ శానిటేషన్ ఫెసిలిటీ సంస్థ ద్వారా చిలకలూరిపేటకు చెందిన అసిస్ట్ సంస్థ సౌజన్యంతో నిర్మించిన మరుగుదొడ్లను గురువారం ప్రారంభించారు. సమస్యను యూకేకు చెందిన సంస్థ ప్రతినిధులు ఫిష్మాన్ లియోనార్, ఆడేల్ తేనెంజ, లీ, మలయ్ సియా ప్రారంభించారు. కార్యక్రమంలో యుఎల్‌టిసి సిబ్బంది, అసిస్ట్ డైరెక్టర్ ఎంఎస్ఆర్‌సి మూర్తి, పి రవిబాబు, నిమ్మల సాంబశివరావు, పోపూరి హనుమంతరావు, పోపూరి సాంబశివరావు, కొరటాల వీరయ్య చౌదరి పాల్గొన్నారు.

సిసి రోడ్డు ప్రారంభిస్తున్న ఆనందబాబు

పెదపూడిలో సిసి రోడ్డు ప్రారంభం

ప్రజాశక్తి - అమృతలూరు

మండలంలోని పెదపూడిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు, రూ.2.50 లక్షలతో గ్రామంలోని వివిధ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన చేతి పంపులను శాసన సభ్యులు నక్కా ఆనందబాబు గురువారం ప్రారంభించారు. గ్రామంలో ఇంటి ఇంటికి వెళ్లి ఏడాది పాలనలో గ్రామంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ పాంప్లెట్ రూపంలో అందజేశారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు నమోదు చేసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలు, నాయకులపై ఉందని అన్నారు. కార్యక్రమంలో వేమూరు ఎఎంసి చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి, భాను గంగాధర్, తెలుగుదేశం కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవకుమార్‌ను అభినందిస్తున్న ఆనందబాబు

పెదపూడి సొసైటీ చైర్మన్‌గా 'కొసరాజు'

ప్రజాశక్తి - అమృతలూరు

మండలంలోని పెదపూడి కో ఆపరేటివ్ సొసైటీ (పిఎసిఎస్) చైర్మన్‌గా నియమితులైన కొసరాజు దేవ్ కుమార్‌ను శాసన సభ్యులు ఆనందబాబు శాలువా కప్పి గురువారం అభినందించారు. డైరెక్టర్లుగా బాధ్యతలు చేపట్టిన తెనాలి వీరయ్య, జూటూరి తిరుపతిరావుకు అభినందనలు తెలిపారు. నియోజకవర్గ పరిశీలకులు వంగా సామిరెడ్డి, వేమూరు ఎఎంసి చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి, నాయకులు జొన్నలగడ్డ విజయబాబు పాల్గొన్నారు.

రైతుల కోసం చారిత్రాత్మక నిర్ణయాలు

ప్రజాశక్తి - పర్చూరు, మార్టూరు రూరల్

బర్లీ పొగాకు రైతులకు అండగా నిలవాలనే చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని ప్రభుత్వం ముందుకెళ్తుంటే వైసిపి నేతలు తెర వెనుక కుట్రలు చేయడం దుర్మార్గమని శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. పొగాకు రైతులపై ఎందుకీ పగ అంటూ ప్రచారం చేయడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. మార్క్‌ఫెడ్ ద్వారా బర్లీ కొనుగోలు చేస్తుంటే రైతుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా చేస్తున్నారని మండిపడ్డారు. కంపెనీలు కనికరించనప్పుడు ప్రభుత్వం స్పందించి రైతులకు అండగా నిలబడిందని గుర్తు చేశారు. సిఎం చంద్రబాబు సాహసోపిత నిర్ణయం తీసుకొని చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం బర్లీపొగాకు కొనుగోలు చేపట్టారని పేర్కొన్నారు. గత మూడు నెలలుగా నిర్విరామంగా కొనుగోలు కేంద్రాలు పనిచేస్తాయని తనతో పాటు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కూడా ప్రకటించారని గుర్తు చేశారు. స్లాట్ రావడానికి టైం పడుతుందని ఆదిలోనే ప్రకటించినట్లు తెలిపారు. రైతులు సంయమనం పాటించాలని కోరారు.

కొద్దిపాటి వర్షానికే జలమయం

ప్రజాశక్తి - పర్చూరు

కొద్దిపాటి వర్షానికే స్థానిక చీరాల ఆర్ అండ్ బి రోడ్డు జలమయం అయ్యింది. దుకాణాల ముందు మెరకల తోలడం వల్ల ఆ నీరు కూడా పారుదలు లేక రోడ్లమీదకి వచ్చి నిలిచింది. ప్రధాన రోడ్ల పరిస్థితి అలా ఉంటే మసీదు బజారులో మురుక్కాలవల్లో పారుదలు లేక ఆ నీళ్లు రోడ్లపై ప్రవహించి మురుగంత నల్లగా వచ్చి పాదచారులు వెళ్ళటానికి వీలు లేకుండా నిలిచాయి. దుర్గంధం వెదజల్లుతోంది. వెంటనే అధికారులు స్పందించి ముక్కులు పగిలిపోయే దుర్వాసన వస్తున్న రోడ్లలో మురుగు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

రైతుల అభివృద్ధికి కృషి చేయాలి : నరేంద్రవర్మ

ప్రజాశక్తి - బాపట్ల

పిఎసిఎస్ సొసైటీల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడంలో నూతనంగా నియమితులైన కమిటీ చైర్మన్, డైరెక్టర్లు కృషి చేయాలని శాసన సభ్యులు వేగేసేన నరేంద్ర వర్మ అన్నారు. నూతనంగా నియమితులైన సొసైటీల ఛైర్మన్లను ఆయన స్థానిక టిడిపి కార్యాలయంలో సన్మానించారు. తూర్పు బాపట్ల, పడమర బాపట్ల, అప్పికట్ల, నరసాయపాలెం, జమ్ములపాలెం, బేతపూడి, చింతయపాలెం, బుద్దాం, యాజలి, పిట్టలవానిపాలెం, అల్లూరు, ఖాజీపాలెం, మంతెనవారిపాలెం, కోమలి పిఎసిఎస్ సొసైటీలకు ఛైర్మన్లుగా ఆచంట విజయ్ కుమార్, బోయిన కోటేశ్వరరావు, షేక్ కాలేషావలి, చెన్నుపాటి కిషోర్ బాబు, సంగనం సుబ్బరాజు, జంగా గాబ్రియేలు, గంపాల వెంకట రామకృష్ణారెడ్డి, బొమ్మిడి సాయిబాబా, కోట గన్ను బుడే సాహెబ్‌రెడ్డి, తాత హరిచంద్ర ప్రసాద్, పల్లప్రోలు శంకరరావు, కోకి హరిబాబురెడ్డి, నక్కల వీర రాఘవయ్య, తాడిశెట్టి కృష్ణమూర్తి, పులిపాటి జేమ్స్, మద్దిబోయిన తిరుపతయ్య, కేసన రామయ్య, మార్పు పద్మారావు, పెనుమెత్స వెంకట సత్యనారాయణ రాజు, కూచిపూడి సామేలు, యలవల భూలక్ష్మి, కొత్తపల్లి శ్రీనివాసరాజు, వందరబోయిన శ్రీనివాసరావు, బోరుగడ్డ సురేష్, ఉయ్యూరి వెంకటేశ్వరరావు, మహమ్మద్ జిక్రియ, కర్రా వందనం నియమితులయ్యారు. మరో ఐదు సొసైటీలకు పాలకవర్గాలు నియమించాల్సి ఉంది.



పిఎసిఎస్ చైర్మన్లను సన్మానిస్తున్న నరేంద్ర వర్మ

చందలూరు, కోనికి గ్రామాల మధ్య సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - పంగులూరు

పంగులూరు మండలం చందలూరు, ఇంకొల్లు మండలం కొనికి గ్రామాల మధ్య దీర్ఘకాలంగా ఉన్న సమస్య గురువారం పరిష్కరించినట్లు తహశీల్దారు పి సింగారావు తెలిపారు. ఈ రెండు గ్రామాల మధ్య పొలిమేరలో వర్షపు నీరు పోకుండా మట్టి కట్టలు తోలిన విషయంలో వివాదం జరుగుతూ ఉంది. చందలూరు సర్వేనెంబర్ 819 సరిహద్దు డొంక. ఆ డొంకలో ఇంకొల్లు మండలం కొనికి గ్రామానికి చెందిన రైతులు వర్షపు నీరు తమ పొలాలకు రాకుండా ఉండేందుకు మట్టి కట్టలు తోలారు. వివాదం సుదీర్ఘకాలంగా జరుగుతుంది. ఇటీవల ఈ సమస్య పరిష్కారం కోసం చీరాల ఆర్‌డిఒ చంద్రశేఖర్ నాయుడు వచ్చి పరిశీలించి వెళ్లారు. సమస్య పరిష్కారం కోసం తహశీల్దారు సింగారావు తోపాటు, రేణింగవరం ఎస్ఐ వినోద్ బాబు వెళ్లి పరిశీలించి మట్టి కుప్పలను జెసిబి సాయంతో తొలగించారు. మట్టి కట్టలు తొలగించడం వలన చందలూరు పొలిమేరలోని నీళ్లు సాఫీగా వెళ్ళిపోయే అవకాశం ఏర్పడింది. ఈ సమస్య పరిష్కరించేందుకు చందలూరు గ్రామ రైతులు తహశీల్దారు సింగారావు, ఎస్ఐ వినోద్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చందలూరు విఆర్‌ఒ పరశురామిరెడ్డి, రెవెన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రెండు గ్రామాల మధ్య సమస్య పరిష్కరిస్తున్న అధికారులు

ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి

ప్రజాశక్తి - వేటపాలెం

తెలుగుదేశం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సెక్స్ పథకాలు అమలు చేయడానికి సాచివేత ధోరణి అవలంబిస్తుందని వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు ఆరోపించారు. మండలంలోని రామన్నపేట పంచాయతీ కార్యాలయం వెనుక ఉన్న సమావేశ హాలు నందు 'బాబు షఉరిటీ, మోసం గ్యారంటీ' అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద ఎత్తున పేదలు సంక్షేమ పథకాలు అందుతాయని ఆశపడ్డారని పేర్కొన్నారు. మచ్చుకు రెండు పథకాలు విదిల్చి చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. రిటైర్డ్ అగ్రికల్చర్, సైంటిస్ట్, రావన్నపేట ఉప సర్పంచ్ దంతం వెంకట సుబ్బారావును శాలువా, పూల దండతో ఘనంగా సత్కరించారు. వైసిపి నాయకులు కన్నీటి రమణ, సీతామాలక్ష్మి, సురేంద్ర, సాదు రాఘవరావు, బొడ్డు సుబ్బారావు పాల్గొన్నారు.

ఉప సర్పంచ్ సుబ్బారావును సత్కరిస్తున్న వెంకటేష్

విరాళం అందజేస్తున్న టిడిపి నాయకులు శ్రీనివాసరావు

పాఠశాలకు రూ.50 వేల వితరణ

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని వెల్లలచెరువు జెడ్పి ఉన్నత పాఠశాల అభివృద్ధికి స్థానిక తెలుగుదేశం నాయకులు ఆలూరి శ్రీనివాసరావు రు.50 వేల చెక్కును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావుకు అందజేశారు. గత మంగళవారం గ్రామంలో జరిగిన సుపరిపాలన తొలి అడుగులో భాగంగా గ్రామానికి వచ్చి పాఠశాలను సందర్శించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమక్షంలో తాను చెక్కు అందజేసినట్లు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సహాయం అందజేసిన ఆయనకు పాఠశాల విద్యార్థులు, తల్లి, దండ్రులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - అద్దంకి

కారు అదుపుతప్పి రోడ్డు మార్జిన్‌లోకి దూసుకు వెళ్లి బోల్తా కొట్టిన ఘటనలో కారు నడుపుతున్న సిహెచ్ ఆంజనేయులుకు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రుడు తురుపతులు స్వామిని దర్శనం చేసుకొని ఉద్యోగ బాధ్యతల కోసం హైదరాబాద్ వెళుతున్న సమయంలో మండలంలోని సాధునగర్ వద్ద ఈ ప్రమాదానికి గురయ్యారు. స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించారు. కారులో ఆంజనేయులు భార్య వనజ, కుమారుడు నిఖిల్, కుమార్తె దివ్య ఉన్నారు. ప్రమాదంలో స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వెంటనే క్షతగాత్రున్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు ఘనా స్థలాన్ని పరిశీలించారు. కారు నడుపుతున్న వ్యక్తి నిద్రలోకి జారుకోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లుగా ప్రాథమికంగా గుర్తించారు.

ప్రమాదంలో ధ్వంసమైన కారు

పరామర్శిస్తున్న కరణం వెంకటేష్‌బాబు

పట్టాభికి కరణం పరామర్శ

ప్రజాశక్తి - వేటపాలెం

కాంగ్రెస్ సీనియర్ నాయకులు రొండా పట్టాభి రామిరెడ్డిని వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబు గురువారం పరామర్శించారు. మండలంలోని పందిళ్ళపల్లిలో ఉన్న రొండా పట్టాభిరామిరెడ్డి స్వగృహానికి వెంకటేష్ బాబు వెళ్లి ఆరోగ్యం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండి మందులు వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయన వెంట వివిధ హోదాలో ఉన్న నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వర్షంతో రైతుల్లో ఆనందం

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతవరం, సూరవపుపల్లి, పోలూరు, వింజనంపాడు, యనమదల తదితర గ్రామాల్లో గురువారం కొద్దిపాటి వర్షం కురిసింది. పోలూరు, వింజనంపాడు గ్రామాల్లో సుమారు గంటన్నరకు పైగా వర్షం పడటంతో రైతులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు. పోలూరుకు చెందిన గ్రామానికి చెందిన అంకమ్మ చౌదరి మాట్లాడుతూ గురువారం కురిసిన వర్షం రైతులకు కొంత మేలు చేస్తుందని అన్నారు. జూన్ నుండి వరకు ఇప్పటి వరకు ఎక్కువగా స్థాయిలో వర్షం పడలేదని అన్నారు.

రైతులు సంతోషంగా ఉన్నారు : ఎఒ

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని నూతలపాడు గ్రామ రైతు గుదిబండి సుబ్బారెడ్డిని వ్యవసాయ అధికారి కె భాస్కరరావు కలిసి మాట్లాడినట్లు తెలిపారు. మంచిగా ఉన్న పొగాకును అమ్ముకొనుటకు భద్రపరిచారని, కొంత పొగాకును మార్క్‌ఫెడ్‌కు అమ్ము కొనుటకు బేళ్లను తయారు చేశారని తెలిపారు. రైతులు పొగాకు కొనుగోలు ప్రక్రియపై పూర్తిగా సంతోషంగా ఉన్నారని, ఐటిసి, జిపిఐ, దక్కన్ వంటి కంపెనీల కంటే మెరుగ్గా పొగాకు కొనుగోలు ప్రక్రియ మార్క్‌ఫెడ్ ద్వారా జరుగుతుందని తెలిపారు. రైతులు తాము ఉన్న ప్రాంతంలోనే పొగాకు అమ్ముకునే విధంగా ప్రభుత్వం 12 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. రైతులందరికీ వరుస క్రమంలో షెడ్యూల్ వస్తుందని, ఎవరూ అధైర్య పడవద్దని తెలిపారు.

మార్టూరులో 806 బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి - మార్టూరు

స్థానిక మార్కెట్ యార్డులో మార్క్‌ఫెడ్ ద్వారా నల్లబర్లి పొగాకును 14 నుండి ప్రారంభించి 17 వరకు 39మంది రైతులు దగ్గర 806 చెక్కులు కొనుగోలు చేసినట్లు పిఎసిఎస్ సెక్రటరీ చినబాబు తెలిపారు. 62 చెక్కులు రూ.12 వేలు, 336 చెక్కులు రూ.9వేలు, 48 చెక్కులు రూ.6వేల చొప్పున కొనుగోలు చేశామని అన్నారు. 116 చెక్కులు తేమ శాతం లేదని, నలుపుగా మారిందని వెనక్కు పంపినట్లు తెలిపారు. ఈ చెక్కులు ఏమి చేయాలో అర్థం కావడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతేడాది ఎందుకు పనికిరాని గుల్ల పొగాకు ఇల్ల వెంబడి తిరిగి కంపెనీలు క్వింటా రూ.15 వేల చొప్పున కొనుగోలు చేశారని తెలిపారు. చెక్కులు వెనక్కు పంపకుండా కనీసం రూ.6వేలకైన కొనాలని కోరుతున్నారు. చెప్పే మాటలకు ఆచరణలో కొనుగోళ్లకు పొంతన లేదని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కందిమల్ల రామకోటేశ్వరరావు ఆరోపించారు.

పర్యావరణానికి ప్లాస్టిక్ ప్రమాదం

ప్రజాశక్తి - రేపల్లె

పాల్‌థిన్‌తోనే పర్యావరణ హాని కలుగుతుందని, వాతావరణానికి హాని కలిగించే కర్బన ఉద్గారాలు విడుదల అవుతాయని ఎబిఆర్ ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టిసి రవిచంద్రకుమార్ అన్నారు. 'స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా పాల్‌థిన్ నిషేధంపై గురువారం నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగామ్ ఆఫీసర్ కోటేశ్వరరావు, అధ్యాపకులు మందపాటి దాసు, డాక్టర్ ఎం బుజ్జి పాల్గొన్నారు.

వినియోగదారుల సమస్యలు తెలుసుకుంటున్న విక్టర్ ఇమ్మానుయేల్

సమస్యల పరిష్కారానికి కృషి

- వినియోగదారుల ఫోరం అధ్యక్షులు విక్టర్ ఇమ్మానుయేల్
- విద్యుత్ అదాలత్‌కి విశేష స్పందన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని విజయవాడ వినియోగదారుల ఫోరం అధ్యక్షులు విక్టర్ ఇమ్మానుయేల్ తెలిపారు. ఒంగోలులోని విద్యుత్ భవన్‌లో గురువారం ఎపిసిపిడిసిఎల్, విజయవాడ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల అదాలత్, అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఎపిసిపిడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ కట్టా వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. సదస్సులో ముఖ్య అతిథిగా విశ్రాంత జిల్లా సెషన్స్ కోర్టు న్యాయవాది, వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు విక్టర్ ఇమ్మానుయేల్ పాల్గొన్నారు. విద్యుత్ సమస్యలపై సంబంధిత అధికారులు, వినియోగదారులను ఒకే తాటిపైకి తీసుకొచ్చి పరిష్కార మార్గం చూపేందుకు విద్యుత్ అదాలత్ ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనలేకపోయిన వినియోగదారులు విజయవాడలోని తమ కార్యాలయంలో అర్జీ ఇవ్వవచ్చని, ఆన్‌లైన్‌లో కూడా అర్జీ నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో కొత్తపట్నం, నాగులుప్పలపాడు, ఒంగోలు టౌన్, సంతనూతలపాడు, టంగుటూరు, చీమకుర్తి, మద్రిచెట్టపాలెం నుంచి విద్యుత్ వినియోగదారులు హాజరయ్యారు. ఈ సదస్సులో వినియోగదారులు మొత్తం 18 అర్జీలు అందజేశారు. సదస్సులో పాల్గొన్న వినియోగదారులు తమ సమస్యలకు పరిష్కారం చూపటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎపిసిపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(ఆపరేషన్స్) హరిబాబు, డిఈఈలు పాండురంగారావు, శ్రీకాంత్, మోహన్, ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్యంలో 'బాపట్ల జిల్లా' భేష్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పారిశుధ్య కార్యక్రమాలలో బాపట్ల జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ముందు వరుసలో నిలిచిందని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి విజయానంద్ వెల్లడించారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుంచి గురువారం నిర్వహించిన వీక్షణ సమావేశంలో ఆయన మాట్లాడారు. పారిశుధ్యంపై ప్రణాళిక మరియు కార్యాచరణ నివేదికలో బాపట్ల 79 శాతం సాధించిందని ముఖ్య కార్యదర్శి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ, ఇది బాపట్ల జిల్లా అధికార యంత్రాంగం, సిబ్బంది, ప్రజల సమష్టి కషి ఫలితమని అన్నారు. గ్రామస్థాయి నుంచి ప్రతి ఒక్కరి సహకారంతోనే ఈ స్థాయికి వచ్చామని తెలిపారు. అధికారులను అభినందించిన కలెక్టర్ ఇప్పటి నుంచి పారిశుధ్యంపై మరింత దష్టి పెట్టాలన్నారు. ప్రజల్లో అవగాహన పెంచాలని, సాధించిన స్థాయిని నిలబెట్టుకుని, ఇంకో మెట్టు పైకి వెళ్లాలని సూచించారు. జిల్లాలో నూరు శాతం స్వచ్ఛ బాపట్ల జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు పూర్తిస్థాయిలో పనిచేయాలని కోరారు. జిల్లాలో తడి-పొడి చెత్తను వేరు చేయడం, చెత్త సేకరణ, మురుగు నీటి నిర్వహణ వంటి అంశాల్లో పురోగతి కనిపిస్తోందన్నారు. ఇక పూర్తి స్థాయిలో నూటికి నూరు శాతం స్వచ్ఛత వైపు అధికారులు అడుగులు వేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం

బాపట్ల జిల్లాలో రేపటి నుంచి అమలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి కీలక ప్రకటన చేశారు. ఈ నెల 19 నుండి జిల్లా వ్యాప్తంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ నిషేధంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు, అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు విస్తత ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఈ నెల 19న బాపట్ల మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డ్‌లో భారీ అవగాహన సదస్సు, ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు రెండు వేల మంది పాల్గొననున్నారు. కార్యక్రమంలో వెయ్యి మంది విద్యార్థులు, మరో వెయ్యి మంది అధికారులు, ప్రజలు పాల్గొని ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేస్తారు. ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల నుండి 10వ తరగతి ఆ పైబడిన 200 మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులైన ప్లాస్టిక్ కప్పులు, ప్లేట్లు, క్యారీ బ్యాగులు, స్ట్రాలు వంటి వాటిపై పూర్తి నిషేధం విధించినట్లు కలెక్టర్ తెలియజేశారు. వ్యాపారులు, దుకాణదారులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని ఆయన ఆదేశించారు. నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను అమ్మినా, కొన్నా క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నిషేధం జిల్లాలోని 4 మున్సిపాలిటీలు, 25 మండలాల్లో పటిష్టంగా అమలు చేయబడుతుందని స్పష్టం చేశారు. ప్రజలు దీర్ఘకాలం ఉపయోగపడే వస్తువులను వాడాలని, ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమగ్ర నిషేధం ద్వారా బాపట్ల జిల్లాలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించి, స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సష్టించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ పునరుద్ఘాటించారు. ఈ బహత్తర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆక్వా కల్చర్ విస్తీర్ణం పెంచడానికి చర్యలు

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాలో స్థిరమైన ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించడానికి విస్తీర్ణం పెంచడానికి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆమోదం తెలిపారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఆక్వా ఉత్పత్తుల సాగు పెంచడానికి అవసరమైన భూమిని గుర్తించాలని కలెక్టర్ మత్స్యశాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రస్తుతం 17,603.80 ఎకరాల విస్తీర్ణంలో ఆక్వా కల్చర్ సాగు జరుగుతుందని మత్స్య శాఖ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో ప్రస్తుతం ఆక్వా జోన్ కానీ ప్రాంతాల కింద వర్గీకరించబడిన కొన్ని అర్హత కలిగిన ఆక్వా కల్చర్ ప్రాంతాలను పున్న సర్వే నిర్వహించడానికి ప్రభుత్వం సూచనలు, మార్గదర్శకాలు జారీ చేసిందని,

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

ప్రభుత్వ సూచనల మేరకు జిల్లాలో ఆక్వా కల్చర్ విస్తీర్ణంకు పున్న సర్వే నిర్వహించడం జరిగిందని మత్స్య శాఖ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. మత్స్యశాఖ అధికారులు నిర్వహించిన సర్వే వివరాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ప్రస్తుతం జిల్లాలో 3,067.16 ఎకరాలలో ఆక్వా కల్చర్ విస్తరింప చేయడానికి అనుకూలంగా ఉందని, అదేవిధంగా భవిష్యత్తు తరాలలో ఆక్వాకల్చర్ ను విస్తరింప చేయడానికి 3,361.14 ఎకరాల భూమి అనువుగా ఉందని మత్స్యశాఖ అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఆక్వాకల్చర్ విస్తీర్ణతకు అనువైన భూమి విషయమై జిల్లా కలెక్టర్ మత్స్యశాఖ అధికారులను, ఆయా మండల తహశీల్దార్లను ఆరా తీశారు. ఆక్వాకల్చర్ సాగుకు అనువైన భూమి పూర్తిగా రైతు వారి పట్టా భూమిగా గుర్తించినట్లు వారు కలెక్టర్‌కు వివరించారు. ఆక్వా జోన్ విస్తీర్ణతకు సంబంధించి జిల్లా స్థాయి కమిటీ సభ్యులు తయారుచేసిన ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆమోదించారు. సమావేశంలో మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు శ్రీనివాస్ నాయక్, ఉప సంచాలకులు గాలి దేముడు, చీరాల సహాయ సంచాలకులు కష్ణ కిషోర్, నిజాంపట్నం సహాయ సంచాలకులు సైదా నాయక్, ఎఫ్డిఓ కిషోర్ రెడ్డి, ఆక్వా రైతులు, సాంకేతికలు వీక్షణ సమావేశం ద్వారా జిల్లా స్థాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

డివిజన్ల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక దృష్టి

ఎమ్మెల్యే దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించినట్లు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు పేర్కొన్నారు. గురువారం ఉదయం ఒంగోలు నగరంలోని 34, 35 డివిజన్లలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు పాల్గొన్నారు. ఆయా డివిజన్లకు చేరుకున్న ఎమ్మెల్యే దామచర్లకు మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. ఆయా

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల

డివిజన్లలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాన్ని అందజేసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రజలకు ఏ ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పార్కుల ఆధునీకరణ, డివైడర్ల అభివృద్ధితో రానున్న కాలంలో ఒంగోలు నగరం, నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో టిడిపి ఒంగోలు నగర అధ్యక్షులు బండారు మదన్, ప్రధాన కార్యదర్శి బోడపాటి వెంకట్, మాజీ అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, రాచర్ల వెంకట్రావు, బూత్, క్లస్టర్ ఇన్‌చార్జిలు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వసతి గృహాల్లోని విద్యార్థుల చదువులు మెరుగుపడాలి

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వసతి గృహాల్లోని విద్యార్థుల చదువులు మెరుగుపడాలని, వారి సంక్షేమమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగుల సంక్షేమ ప్రభుత్వ వసతి గృహాల నిర్వహణపై ఆ శాఖల జిల్లా అధికారులతో గురువారం ఆయన స్థానిక కలెక్టరేట్లో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఉన్నతమైన భవిష్యత్తుకు పునాదులు వేయాలని కలెక్టర్ చెప్పారు. వసతి గృహాలలోని విద్యార్థులను మీ సొంత పిల్లలుగా భావించాలన్నారు. వారి చదువుల కోసం ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధులు వథా కారాదన్నారు. వసతి గృహాలలో మంచిగా చదువుకోవడానికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలన్నారు. విద్యార్థుల సంరక్షణ బాధ్యత వసతిగృహ సంక్షేమ అధికారులదేనన్నారు. ఏఎస్‌డబ్ల్యూఓలు, ఏబిసిడబ్ల్యూఓలు ప్రతిరోజూ ఒక వసతిగృహాన్ని విధిగా తనిఖీ చేయాలన్నారు. జిల్లా సంక్షేమ శాఖల అధికారులు వారంలో మూడు వసతి గృహాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు. 25 ఎస్సీ సంక్షేమ వసతి గహాలలోని 1,474 విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. జిల్లాలోని 10 ఎస్టీ వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో మొత్తం 779 మంది విద్యార్థులు ఉండగా, 27 బిసి వసతి గృహాలలో 827 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. విద్యార్థుల

జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ వెంకటమురళి

హాజరు, ఎఫ్ఆర్ఎస్ వివరాలు ప్రతిరోజూ కలెక్టర్ కార్యాలయానికి పంపాలన్నారు. వసతి గృహాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను హెచ్‌డబ్ల్యూఓలు, జిల్లా సంక్షేమ అధికారుల ఫోన్లకు అనుసంధానించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలలో అడ్మిషన్లు పెరగడానికి వారం రోజులపాటు గ్రామాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. భావితరాల కోసం వసతి గృహాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన పలు సూచనలు చేశారు.

విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అధిక పోషక విలువలు ఉండేలా ప్రభుత్వం మెనూ జారీ చేసిందన్నారు. ఆ ప్రకారమే నాణ్యమైన భోజనం, అల్పాహారం విద్యార్థులకు అందించాలన్నారు. నాణ్యత లోపిస్తే విద్యార్థులు రోగాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. వంటశాలలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహారం కలుషితం కాకుండా చూసుకోవాలన్నారు. భోజనం తయారీలో నాణ్యత లోపించినా, నిర్లిప్తంగా వ్యవహరించిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాలుగో తరగతి ఉద్యోగుల పనితీరు సరిగా లేకపోతే తక్షణమే నివేదిక పంపాలన్నారు. వసతి గహాలలో పరిశుభ్రమైన తాగునీరు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్వో ప్లాంట్లు చక్కగా వినియోగించుకోవాలన్నారు. వసతి గహాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పంచాయతీ అధికారులు చేపట్టాలన్నారు. వసతి గృహాలను నెలలో రెండు పర్యాయాలు వైద్యాధికారులు పరిశీలించాలన్నారు. అనుమతి లేకుండా విద్యార్థులను ఎట్టి పరిస్థితులలో బయటకు పంపరాదని హెచ్చరించారు. సచివాలయంలోని మహిళా పోలీస్ ప్రతిరోజు తమకు కేటాయించిన వసతి గహాలను తనిఖీ చేయాలన్నారు. వసతి గహాల వద్ద పోలీస్ పెట్రోలింగ్ ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిణి జె రాజాదిబోరా, బిసి సంక్షేమ అధికారిని శివలీల, ఎస్టి సంక్షేమ శాఖ అధికారి ప్రకాష్‌రావు, మహిళ, శిశు సంక్షేమశాఖ పిడి రాధా మాధవి, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడి సువార్త, సహాయ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.